సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి...




సోమవారం 18, నవంబర్ 2024 | 8 పేజీలు

# గ్రూప్-3 పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



2లో



# కొనబోతే కొరివి అమ్మబోతే అడవి

- వరి కల్లాల్లో ప్రభుత్వ కల్లోలం
- కాంటాలు కదలక కర్షకుల వెతలు
- ధాన్యం దళారుల పాలు
- పత్తి రైతుపై తేమ కత్తి
- రైతన్నలను ఆదుకోవాలంటున్న సండ్రా

వివరాలు 2లో..



తల్లాడ సూర్య మేజర్ న్యూస్ : కొనబోతే కొరివి అమ్మబోతే అడవి అన్న చందంగా మారింది అన్నదాతల పరిస్థితి.ఒకవైపు మారుతున్న వాతావరణం,కమ్ముకొస్తున్న మబ్బులతో,మరోవైపు ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలుకు రూపొందించిన ప్రణాళికల అమలులో ఆలస్యం అవుతుండటంతో రైతుల వరి కల్లాల్లో ప్రభుత్వం కల్లోలం సృష్టిస్తుందని సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వరి కోతలు మొదలైన సకాలంలో స్పందించకుండా ఆలస్యం చేశారని,దీంతో కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభమయ్యాయని అన్నారు. రైస్ మిల్లుల యజమానులతో చర్చించి మిల్లులను ఎలాట్ చేయకపోవడం వలన, రోజురోజుకు వాతావరణంలో మార్పులు రావటం వలన రైతులు దళారులను ఆశ్రయించి దగా పడుతుంటే,ప్రభుత్వ పెద్దలు బయట మార్కెట్లో అధిక ధరకు ధాన్యం విక్రయాలు జరుగుతున్నాయని అని అంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

# మధిరలో ప్రత్యక్షమైన అఘోరి...

- ఓ ప్రైవేట్ హాస్పిటల్ ప్రారంభ పూజా కార్యక్రమానికి హాజరైన అఘోరి.
- ఆస్పత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని..
- అఘోరి ఆశీర్వాదం తీసుకున్న మల్లు నందిని విక్రమార్క







మధిర, సూర్య మేజర్ న్యూస్ : సనాతన ధర్మాన్ని కాపాడటంలో భాగంగా రాష్ట్రంలో ఇప్పటికే పలు శైవ క్షేత్రాలను దర్శించుకుంటున్న అఘోరి ఆదివారం మధిరలో ఓ ప్రైవేటు ఆసుపత్రి ప్రారంభోత్సవకార్యక్రమంలో ప్రత్యక్షమయింది. ఆ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని అఘోరి కాళ్లకు మ్రొక్కి ఆశీర్వాదం తీసుకున్నారు. 2వ పేజీలో...



# బీసీల సమస్యలపై వినతి పత్రం సమర్పించిన ఆర్జేసి కృష్ణ

ఖమ్మం, సూర్య న్యూస్ : రాష్ట్రం లోని బీసీ కులస్తుల సమస్యలు పరిష్కరించాల ని ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండాల కృష్ణ కోరారు.ఈమేరకు ఆదివారం జిల్లాలో పర్యటించిన బీసీ కమీషన్ చైర్మన్ వెంకటేశ్వర రావు కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పంచాయతీ ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమం లో సంఘం నాయకులు కొత్తా సీతారాములు, మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వేంసూరులో గ్రీన్ ఫీల్డ్ వాహనాలు సీజ్

సూర్య పత్రిక కథనానికి స్పందించిన అధికారులు






సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ : గత కొన్ని రోజులగా సూర్య నేటి దిన పత్రిక లో వస్తున్నటువంటి వార్త లకు స్పందించి అధికారులు గడువు దాటిన గ్రీన్ ఫీల్డ్ వాహనాలు,మూడు టిప్పర్లను తహశీల్దార్ ఎంఏ. రాజు సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న మూడు టిప్పర్లను తహశీల్దార్ పట్టుకున్నారు. 2లో

డా.తోట లక్ష్మణ్ కుమార్ సారధ్యంలో..

# నేడే టిఆర్ఆర్ ఆర్థో, యాక్సిడెంట్ కేర్ యూనిట్ ప్రారంభం




ముఖ్య అతిథులుగా ముగ్గురు మంత్రులు, ముగ్గురు ఎంపీలు, ఎమ్మెల్యేలు

మీడియా సమావేశంలో డా.తోట లక్ష్మణ్ కుమార్ వెల్లడి

ఖమ్మం, సూర్య న్యూస్ : ఖమ్మం నగరంలో ఆధునిక వైద్య సేవలతో వైరా రోడ్డులోని పాత ఆరోగ్య హాస్పిటల్ భవనంలో టీ ఆర్ ఆర్ ఆర్థో, యాక్సిడెంట్ కేర్ యూనిట్ హాస్పిటల్ ను ప్రారంభిస్తున్నామని అధునాతన ఆర్థోపెడిక్ సర్జన్, ఖమ్మం 48వ డివిజన్ కార్పొరేటర్ దంపతులు తోట గోవిందమ్మ, తోట రామారావు దంపతుల తనయుడు డా. తోట లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఖమ్మం లోని 48వ డివిజన్లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తాను ప్రారంభించుకోనున్న నూతన హాస్పిటల్ గురించి డా లక్ష్మణ్ కుమార్ వివరించారు. 2లో

# కొనబోతే కొరివి అమ్మబోతే అడవి

మొదటి పేజీ తరువాయి



ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటాలు కదలక కర్షకులు వెతలు పడుతున్న సమయంలో వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో రైతుల్లో అలజడి రేగి క్వింటాకు 400 నుంచి 500 రూపాయలు నష్టపోయి రైతన్నలు కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులు పాలు చేస్తున్నారని,వెంటనే కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అంతేకాకుండా ఎవరైతే సన్న రకం ధాన్యాన్ని పండించారో వ్యవసాయ శాఖ అధికారుల చేత సర్వే చేయించి ప్రతి ఒక్క రైతుకు బోనస్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### పత్తి రైతుపై తేమ కత్తి

తెల్ల బంగారంగా భావించే ప్రతి పంట ఈ సంవత్సరం రైతుల పాలిట శాపంగా మారిందని,అధిక వర్షాలతో దిగుబడి తగ్గిందని బాధపడుతుంటే తేమ పేరుతో సీసీఐ రిజెక్ట్ చేయడంతో దిక్కు తోచని స్థితిలో రైతన్నలుదళారులను ఆశ్రయిస్తున్నారని ఆయన అన్నారు.దీంతో రైతుల బ్రతుకు దళారుల పర్వం అవుతుందని,దళారులకు ప్రయోజన కారిగా సిసిఐ మారిందని అన్నారు.పత్తి రైతులకు కూడా ప్రభుత్వం బోనస్ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సొసైటీ చైర్మన్ రెడ్డం వీర మోహన్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్లు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు,వెంకట్ లాల్,బద్దం కోటిరెడ్డి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మధిరలో ప్రత్యక్షమైన అఘోరి...

మొదటి పేజీ తరువాయి

ఇక అంతకు ముందు.. నాగసాధు మహిళా అఘోరి చేసిన కీలక వ్యాఖ్యలు గురించి తెలిసిందే. ఈ సందర్భంగా అఘోరి మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని కాపాడటంలో భాగంగా రాష్ట్రంలో శైవక్షేత్రాలను దర్శించుకుంటున్నట్లు, అలానే తణుకులో శ్రీశ్రీశ్రీ రాజేష్ నాథ్జీ (ఉజ్జయిని)ని అఘోరి స్వయంగా కలసి ఆయన ఆశీస్సులు తీసుకున్నానని పేర్కొన్నారు, తన పోరాటానికి ఆయన కూడా మద్దతు తెలియజేసినట్లు నాగసాధు మహిళా అఘోరి తెలిపారు.

# వేంసూరులో గ్రీన్ ఫీల్డ్ వాహనాలు సీజ్

మొదటి పేజీ తరువాయి

1856 సర్వే నెంబర్లో గల ప్రభుత్వ భూమిలో గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు పనులకు మట్టి తోలకాలు గత కొన్ని నెలలుగా నిర్వహిస్తున్నారు. గతంలో గ్రామస్తులు , విలేఖర్లు అనేక మార్లు విషయంపై ఫిర్యాదు చేశారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మట్టి తోలకాలు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లివాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు అప్పగించారు. ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తోలకాలు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ వార్తలు,ఫిర్యాదులు అందటంతో రెవెన్యూ శాఖ మూడు టిప్పర్లను సీజ్ చేయడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఎగిసిపడే దుమ్ముతో అనారోగ్యంతో ఆస్పత్రి పాలవుతున్నాం..

### రోడ్ మరమత్తులు చేపట్టాలని ఆందోళన

### బొగ్గు లారీలను నిలిపి నిరసన



**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) -** టేకులపల్లి మండలం సింగరేణి కోయగూడెం ఉపరితలగనికి వెళ్లే వాహనాలతో ఎగిసిపడుతున్న దుమ్ముతో అనారోగ్యం పాలై ఆస్పత్రుల్లో చేరుతున్నామంటూ దాసుతండ గ్రామస్తులు ఆదివారం ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళితే.. టేకులపల్లి బోడు రోడ్ కూడలి నుంచి దాసుతండ వరకు రహదారి విస్తరించి డివైడర్ నిర్మిస్తూ సెంటర్ లైటింగ్ ఏర్పాటుకు గత ప్రభుత్వ హయాంలో పనులు చేపట్టారు. మొదట అర కిలోమీటర్ వరకు పూర్తి చేశారు. మిగతా అర కిలోమీటర్ పనులు చేపట్టి రోడ్డును తవ్వి పనులు వదిలేశారు. అప్పటి నుంచి రేగులతండా, దాసుతండ వాసులకు ఇబ్బందులు మొదలయ్యాయి. వాహనాల రాక పోకలతో ఎగిసిపడే దుమ్ముతో నానాయాతన పడుతున్నారు. విసిగారి ఆందోళన చేపడితే సింగరేణి అధికారులు వెంటనే రోజుకు మూడు మార్లు నీళ్ల పోయించేందుకు ఒప్పుకొన్నారు. ఒక రోజు పోస్తే ఒక రోజు నీరు పోయాక పోవడంతో మళ్ళీ మొదటికొచ్చింది. నీళ్లు కాదు, రోడ్ నిర్మాణం చేపట్టండంటూ మళ్ళీ రోడ్డెక్కారు. పోలీసులు, సింగరేణి అధికారులు నచ్చచెప్పినా ససేమిరా అంటున్నారు. అటు సింగరేణికి పట్టదు, ఆర్ అండ్ బికి గిట్టదు అన్న చందమైంది ఈ రహదారి పరిస్థితి. తక్షణమే సింగరేణి అధికారులు చొరవ చూపి రెండు గ్రామాల ప్రజల ఇబ్బందులను తొలగించాల్సిన అవరం ఉంది.

# గ్రూప్-3 పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్‌న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలోని శ్రీ రామచంద్ర గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఆదివారం జరుగుతున్న గ్రూప్ 3 పరీక్షల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జితేష్.వి పాటిల్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా సమయంలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాల న్నారు. అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే పరీక్ష కేంద్రా లకు అనుమతించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని ఆయన చెప్పారు. అభ్యర్థులు అరగం ట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

# నేడే టీఆర్ఆర్ ఆర్థో, యాక్సిడెంట్ కేర్ యూనిట్ ప్రారంభం

మొదటి పేజీ తరువాయి




ఈ సందర్భంగా డా.లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.... ఆర్థోపెడిక్ వైద్య విభాగానికి సంబంధించి రింగ్ రీ కన్ స్ట్ర క్టివ్ సర్జరీలో తాను ప్రావీణ్యం కలిగి ఉన్నానని, ఖమ్మంలోని ఓ ప్రఖ్యాతిగాంచిన ఆర్థోపెడిక్ యాక్సిడెంట్ కెర్ హాస్పిటల్ లో నాలుగు వేలకు పైగా సర్జరీలు విజయవంతంగా పూర్తి చేసినట్లు డాక్టర్ లక్ష్మణ్ కుమార్ మీడియా తెలిపారు. వైద్యరంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకొని ప్రజల కోసం సేవా భావంతో పనిచేస్తానని తెలియజేశారు. తన ప్రాంత ప్రజలకు తక్కువ ధరకే ఆధునిక వైద్యం అందించేందుకు కృషి చేస్తానని అన్నారు.

### నేడే నూతన హాస్పిటల్ ప్రారంభం...హాజరుకానున్న రాజకీయ ప్రముఖులు

నేడు ఖమ్మంలో నూతనంగా ప్రారంభించనున్న టీఅర్ ఆర్ ఆర్థో, యాక్సిడెంట్ కేర్ యూనిట్ హాస్పిటల్ ను ప్రారంభించేందుకు ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు రేణుక చౌదరి, రామ సహాయం రఘురామిరెడ్డి, బీఆర్ఎస్ రాజ్యసభ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, కార్యక్రమంలో వీరితోపాటు మేయర్ పూనుకొల్లు నీరజ, మాజీ ఎమ్మెల్యే లు, కార్పొరేటర్లు, తదితరులు హాజరుకానున్నారని డా లక్షణ్ కుమార్ తెలిపారు. నేడు హాస్పిటల్ ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లాలోని ప్రజలకు తన వంతుగా సేవా భావంతో తాను వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని ఆర్థోపెడిక్ సర్జన్ తోట లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ కార్పొరేటర్, ఖమ్మం నగరానికి చెందిన మాజీ కార్పొరేటర్ తోట రామారావు ఆయన సతీమణి ప్రస్తుత 48వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ, మాజీ కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం, అయన సతీమణి 51వ డివిజన్ కార్పొరేటర్ శీలంశెట్టి రమ పాల్గొన్నారు.

# సీతారామ భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించండి..

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వనమా గాంధీ..

### వ్యవసాయశాఖ మంత్రికి వినతి పత్రం



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) -** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ కో-ఆపరేటివ్ చేనేత జౌళీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆయన స్వగ్రామం గడుగులపల్లిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ రైతులతో కలిసి మర్యాదపూర్వకలను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని అన్నదైవం రెవిన్యూలో సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణం కొరకు భూమిని కోల్పోతున్న భూ నిర్వాసితులకు నష్టపరిహారం త్వరగా చెల్లించాలని వినతిపత్రం అందజేశారు. భూనిర్వస్తులకు అతి త్వరలోనే నష్టపరిహారం చెల్లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, రైతులెవరు ఆందోళన పడవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాదల వెంకటేశ్వర్లు, పెద్దగొండ్ల సతీష్, ఇస్లావత్ మనోజ్, తదితరులు ఉన్నారు.

# ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ ఫీజుల దోపిడీని అరికట్టాలి



**అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) -** ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ హాస్పిటల్స్ బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పివైఎల్ రాష్ట్ర కోశాధికారి వాసం బుచ్చిరాజు, మండల కార్యదర్శి కుంజా అర్జున్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని దురదపాడులో ప్రైవేట్ హాస్పిటల్స్ దోపిడీని అరికట్టేందుకు పివైఎల్, పిఓడబ్ల్యు రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా చేపట్టిన ఉద్యమానికి సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అందక పోవడంతో ప్రజలు తప్పని పరిస్థితిలో ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారని వారు అన్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. టెస్టుల పేరుతో, మందుల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని, అలాగే హెల్త్ ఇన్స్యూరెన్స్‌లో అవకతవకలు జరుగుతున్నాయని దీనిపై ప్రభుత్వం విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక, ఏరియా హాస్పిటల్స్లో వైద్య సౌకర్యాలు మెరుగుపర్చాలని ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేసి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ మండల నాయకులు కంగాల వెంకటేష్, కొమరం లక్ష్మణ్ రావు, పిఓడబ్ల్యు గ్రామ నాయకురాలు కుంజా లక్ష్మి, కోడిమి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# మేమున్నాం.. అధైర్య పడకండి





కంటికి రెప్పలా కాపాడుకుంటాం

తూము చౌదరి, నాగ సీతారాములు

ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** మీకు ఎలాంటి కష్టం వచ్చినా కన్నీటి చుక్కలవుతామని.. మీ సంతోషాలకు నిత్యం భాగస్వామ్యం అవుతామని ఆపద సమయంలో మేమున్నామంటూ అధైర్య పడవద్దు అని... కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే అండ దండ అని అలాంటి కార్యకర్తలను నిత్యం కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు తూము చౌదరి, టిపిసిసి మెంబర్ నాగ సీతారాములు పేర్కొన్నారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం పరిధిలోని రేగళ్ల పెద్ద తండా గ్రామంలో తూము చౌదరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో గతంలో కొనసాగిన నియంత పాలనకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు ఉద్యమించడం ప్రజలకు సుస్థిర పాలన అందించేందుకు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావడానికి కార్యకర్తలే అత్యంత కీలకమని.. అలాంటి నికార్సైన కార్యకర్తలకు నిత్యం అండగా ఉంటామని స్పష్టం చేశారు. రేగళ్ల ఉమ్మడి గ్రామపంచాయతీలో గత కొన్నేళ్లుగా ఎదురుచూస్తున్న గిరిజనుల సాగు భూమికి హక్కు కల్పించేందుకు ప్రభుత్వం ద్వారా పట్టాలు మంజూరు చేయాలని, ఇందిరమ్మ పథకంలో నిరుపేద గిరిజనులకు పక్కా ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని, ఆ ప్రాంత గిరిజనులు తెలిపిన డిమాండ్ల ప్రకారం సంబంధించిన రాష్ట్ర మంత్రులతో సంప్రదింపులు చేసి గిరిజనులకు ఇచ్చిన హామీలను తప్పక నెరవేస్తామని స్పష్టం చేశారు. రేగళ్ల ఉమ్మడి పంచాయతీలో ఎంతోకాలంగా సాగు చేసుకుంటున్న భూములకు కాంగ్రెస్ ప్రభుత్వం తరపున పట్టాలు మంజూరు చేస్తామని ఇచ్చిన ఎన్నికల హామీలను తప్పకుండా నెరవేరుస్తామని అన్నారు. రేగలు ఉమ్మడి పంచాయతీ అంటేనే కాంగ్రెస్ పార్టీకి గిరిజనులు అందరూ ఐక్యంగా బ్రహ్మరథం పడతారని ఆ పార్టీని గెలిపించుకునేందుకు శక్తి వంచన లేకుండా పని చేయడం వెనక వారి కఠోర శ్రమ ఎంతో కీలకమని అన్నారు. రేగల్ల ఉమ్మడి పంచాయతీలో గిరిజనులు కాంగ్రెస్ పార్టీ అండ దండ అని నమ్ముకున్న వారికి వమ్ము చేయకుండా ప్రతి ఒక్కరికి సముచితమైన స్థానాన్ని కల్పించే బాధ్యత తమ అందరిపై ఉందన్నారు.. ఈ కార్యక్రమంలో పెద్దబాబు, పూనేం శ్రీనివాస్, ఏనుగుల అర్జున్ రావు, మైనార్టీ జిల్లా సెక్రెటరీ ఎండి.గౌస్, అప్సర్ ఖాన్, మోహన్ దుబ్బో, సీతారాం రమేష్, మంజీ లచ్చిరాం రమేష్ బలరాం తదితరులు పాల్గొన్నారు.

# దిశ, రైల్వే కమిటీ సభ్యుల నియామకం

దిశ సభ్యులుగా అందెల ఆనంద్ రావు, వందనపు స్వప్న

రైల్వే కమిటీ సభ్యులుగా వై శ్రీనివాస్ రెడ్డి



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశ కమిటీ సభ్యులుగా ఏ ఆనంద్ రావు, వి స్వప్న, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు సభ్యులుగా యరమల శ్రీనివాస్ రెడ్డి ల నియామకం జరిగింది. ఈ మేరకు ఆదివారం మండలపరిధిలో విద్యానగర్ లోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధికి పాటు పడతామని అన్నారు.సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో తమ విధులను నిర్వహిస్తామని తెలిపారు. తమకు ఈ అవకాశం ఇచ్చిన ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# వ్యవసాయ పొలాలకు దారి కల్పించాలి

రోడ్డుకు అడ్డంగా ముళ్ల కంచె వేసి నిరసన తెలిపిన గిరిజన రైతులు





**చండ్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** తమ ఆదివాసి గిరిజనుల వ్యవసాయ భూముల్లోకి వెళ్లేందుకు దారి లేకుండా కొంతమంది రైతులు చేశారని, దీంతో గిరిజన రైతులు వ్యవసాయ భూములకు వెళ్లే దారిపై ముళ్లకంచెలు వేసి రోడ్డుకు అడ్డంగా టెంటు వేసుకొని నిరసన తెలిపిన ఘటన మండల పరిధిలో జరిగింది. గ్రామస్తులు గిరిజన రైతులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 20 సంవత్సరాల క్రితం అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో చండ్రుగొండ మండలంలోని మద్దుకూరు గ్రామానికి చెందిన ఆదివాసి గిరిజనులకు జంగ్ సిపాయి భూములు సుమారు 150 ఎకరాల వ్యవసాయ భూములను పంపిణీ చేసింది. ఆనాటి నుంచి ఈనాటి వరకు ఆ భూములకు దారి లేకపోవడంతో కేవలం కాలి బాటన వెళ్లి ఆదివాసీలు తమ వ్యవసాయ పనులు చేసుకుంటున్నారు. ఇటీవల కొంతమంది రైతులు ఇది తమ భూమి అని ఇక్కడ మీకు నడవడానికి దారి లేదని దారిని తొలగించడంతో గిరిజన రైతులకు వెళ్లేందుకు దారి లేకపోవడంతో.. వాళ్ళు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే విషయం గ్రామంలోని పెద్దలకు, ప్రభుత్వ అధికారులకు, తెలియజేసిన ఎవరు పట్టించుకోకపోవడంతో ఆదివారం వ్యవసాయ పనులకు వెళ్లే ప్రధాన రహదారిపై ఆదివాసి రైతులు ముళ్లకంచెలు పెద్ద పెద్ద మొద్దులు అడ్డుపెట్టి అక్కడే టెంటు వేసుకొని నిరసన వ్యక్తం చేశారు. తమ పొలాలకు రహదారి కల్పించేంత వరకు నిరసన ఆపేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన రైతులు పద్దం జోగయ్య, మడివి రాఘవులు, పద్దం కృష్ణ,కొండెం రాంబాబు, కోడెం నరేంద్ర, పద్దం దుర్గారావు,మడకం ప్రసాద్, కాకా వెంకటేష్,కాకా వెంకన్న, పదంసూర్యం, వర్ధన్ కృష్ణ,మడివి మహేష్, పదం వెంకటేష్, పద్దం లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాపుల ఐక్యతకు పాటుపడుదాం







ఇతర కులాలను గౌరవిస్తూ, మున్నూరు కాపు కులస్థులను అభివృద్ధి పరుచుకోవాలి

కార్తీక మాస వనభోజనాల్లో మాజీ మంత్రి వనమా

**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) –** పాల్వంచ పరిధిలోని ఆడమ్స్ ఇంజనీరింగ్ కాలేజీలో కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీకమాసం వనభోజనాల్లో మాజీ మంత్రి వనమా పాల్గొని అందరి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కాపులు సంఘటితంగా ఉంటారని ఎవరికి ఏ సమస్య వచ్చినా ప్రతి ఒక్కరు చొరవ తీసుకుని స్నేహభావంతో కలిసి ఉండాలని ఆకాంక్షించారు. తెలుగు రాష్ట్రాలలో కాపులు విద్య, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయపరంగా అగ్రగామిగా ఉంటున్నారని, ప్రతి ఒక్కరూ అన్ని రంగాల్లో రాణించి కాపుల ఐక్యతను చాటాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతిసారి నిర్వహిస్తూ అందరం ఒక దగ్గరికి వచ్చి కలుసుకునే విధంగా చేసిన పాల్వంచ పట్టణ మండల మున్నూరు కాపు సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యడవల్లి కృష్ణ, వనమా రాఘవేంద్రరావు, బీజేపీ రంగా కిరణ్, కొత్వాల శ్రీనివాసరావు, నూకల రంగారావు, ఎన్.పి.నాయుడు, కాపు సంఘం అధ్యక్షులు రంగయ్య, డిష్ నాయుడు, శ్రీను, బోసుబాబు, పుల్లారావు, రాందాసు, అనిల్‌కుమార్, సత్యవతి, పూసల విశ్వనాధం, వివిధ పార్టీల నాయకులు, కాపు సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంక్షేమం పట్ల తమ ప్రభుత్వం కృషి చేస్తుంది









మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు

ఆర్యవైశ్య మహాసభ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక మాసపు వనభోజనాలు

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్‌న్యూస్)–** సమాజంలో ప్రభావితం చేసే శక్తిగా ఆర్యవైశ్యులు ఎదిగారని ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం రొంపేడు రహదారిలోని డి. సైదులు మామిడి తోటలో ఆర్యవైశ్య మహాసభ,వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కార్తీక మాసపు వనభోజనాల కార్యక్రమం అత్యంత కోలాహలంగా వైభవపేతంగా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ సమాజ సేవలోను ఆర్యవైశ్యుల సంక్షేమం పట్ల తమ బాధ్యతను గుర్తురెగి ఆర్థికంగా, వస్తురూపేన ఆర్యవైశ్య మహా సభ,వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ముందంజలో ఉన్నారని దమ్మాలపాటి కొనియాడారు.ఆర్యవైశ్యులు ఐక్యంగా ఒకే కుటుంబంగా మెలగాలని, ఆర్యవైశ్య సంక్షేమం పట్ల తమ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఆర్యవైశ్యులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన తాము అండగా ఉంటామని తెలిపారు. అనంతరం చిన్నారుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఫన్నీ గేమ్స్ నిర్వహించారు. మహిళలు మీకు జోహర్లు, నృత్యాలు, మిమిక్రీ, మహిళలకు గేమ్స్, సినీ తాంబూలా, లక్కీ డీప్, భార్యాభర్తలకు ఆటల పోటీలు, ఫన్నీ గేమ్స్ నిర్వహించి ప్రతి ఈ వెంటకు బహుమతులు అందజేసి ఆహ్వానితులను నిర్వాహకులు ఆనందింపజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పుర ప్రముఖులు, దిగ్గజ వ్యాపారస్తులు, సంఘ సేవకులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తాం - కొత్వాల




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** మున్నూరు కాపు కులస్తులకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని డీసీఎం ఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మున్నూరు కాపుల వనసమారాధనను నిర్వహించారు. ఆదివారం స్థానిక ఆడమ్స్ కాలేజీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో కొత్వాల అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ మున్నూరు కాపు సోదరులు ఐకమత్యంతో ఉండాలన్నారు. మున్నూరు కాపుల సంక్షేమానికి నిత్యం పనిచేస్తానని కొత్వాల తెలిపారు. అనంతరం కొత్వాల ను మున్నూరు కాపు సంఘం నాయకులు శాలువా, బొకేలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మున్నూరు కాపు సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు, మున్నూరు కాపు కులస్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 18, నవంబర్ 2024

## ఏరియా ఆసుపత్రిని సందర్శించిన సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ సుజాత





ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) – ఇల్లందు ఏరియా ఆసుపత్రిని సింగరేణి సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ పి.సుజాత ఆదివారం సందర్శించారు. సందర్భంగా ఏరియా జియం జాన్‌ఆనంద్ సీఎంఓను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సిఎంఓ ఏరియా ఆసుపత్రి నందు రోజువారీ ఓపి వివరాలను, వార్డ్ రూమ్ లను, అత్యవసర విభాగాన్ని, ఇన్ పేషంట్, రిఫర్ కేసుల వివరాలను కార్మికులకు అందజేస్తున్న ముందుల వివరాలు, స్టోర్ రూమ్ నందు నిల్వ వున్నా స్టాక్ వివరాలను, ఆక్సిజన్ మిషన్‌ల పనితీరు, రోజు వారి రక్త, మూత్ర పరీక్షల వివరాలను, ఎక్స్-రే గది రికార్డులను తనిఖీ చేసారు. ఈ సందర్భంగా సీఎంఓ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికీ అందుతున్న వైద్యంపై వారి నుండి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం సీఎంవో మాట్లాడుతూ అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చే వారితో ఆప్యాయంగా మాట్లాడాలని, వారికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని, వారికీ అందించే వైద్య సేవలలో ఎటువంటి అంతరాయం ఏర్పడిన సంబందిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఆసుపత్రి పరిసరాలు ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తదుపరి వార్డ్ నందు అడ్మిట్ అయిన వారికీ వారే స్వయంగా వైద్యం అందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ నరసింహారావు, క్లర్క్ అరుణ, సిస్టర్స్ గ్రేస్, సౌభాగ్యవేణి, వార్డ్ బాయ్ సలీం, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ సెంట్రల్ కమిటీ కార్యదర్శిగా ఖాజా గౌస్ మొయినుద్దీన్ నియామకం



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ సెంట్రల్ కమిటీ కార్యదర్శిగా ఇల్లందుకు చెందిన సింగరేణి కార్మికుడు ఖాజా గౌస్ మొయినుద్దీన్ ను నియమించారు. ఈ మేరకు ఐఎన్టీయూసీ నేషనల్ ప్రెసిడెంట్ సంజీవరెడ్డి ద్వారా ఉత్తర్వులను పొందారు. ఈ సందర్భంగా మొయినుద్దీన్ మాట్లాడుతూ సింగరేణిలో బదిలీ వర్కర్ గా 1993లో చేరిన నాటి నుండి ఐఎన్టీయూసీ లోను కాంగ్రెస్ పార్టీలోనూ కార్యకర్తగా పని చేశాని తన సేవలకు గుర్తింపుగా ఐ ఎన్ టి యు సి కి అనుబంధం గా ఉన్న సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ సెంట్రల్ కమిటీ కార్యదర్శిగా తనను ఎంపిక చేసిన జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డికి, నేషనల్ సెక్రటరీ చంద్రశేఖర్ కు జనరల్ సెక్రెటరీ జనరల్ ప్రసాద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఐఎన్టీయూసీకి తన శక్తి వంచన లేకుండా మరింత బాధ్యతగా పనిచేస్తానని ఆయన తెలిపారు.

## లక్ష్మణ్ సింగ్‌కు నివాళులర్పించిన సిపిఎం పార్టీ శ్రేణులు



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –సిపిఎం పార్టీనాయకులు, ప్రజల పక్షపాతి లక్ష్మణ్ సింగ్ 13వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి సిపిఎం పార్టీ శ్రేణులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం స్థానిక సుందరయ్య నగర్ లో సీపీఎం పార్టీ పూర్వ డివిజన్ ఆఫీసు కార్యదర్శిగా పనిచేసి హైదారాబాద్ లో రైలు ప్రమాదం లో మరణించిన లక్ష్మణ్ సింగ్ వర్ధంతిని నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబి మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం కోసం సీపీఎం పార్టీ సభ్యులు కార్యకర్తలు పనిచేయాలని, కార్మిక కర్షక మైత్రి తో సమాజ మార్పు తేవాలని, దానికోసం పని చేసిన లక్ష్మణ్ సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. డిసెంబర్ 20,21 తేదీలలో సీపీఎం జిల్లా తృతీయ మహాసభలు ఇల్లందు గడ్డపై జరుగుతున్న నేపథ్యంలో వాటి జయప్రదం కోసం పార్టీ శ్రేణులు శ్రమించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో ఆలేటి కిరణ్ కుమార్, తాళ్లూరి కృష్ణ, జైబున్నిసా, కోడెమ్ బోస్, విజయ్ మోహన్ సింగ్, అబ్బాస్, సోమ సుజాత కృష్ణ, బోయిన రాజ శేఖర్,వజ్జా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్‌గా ఎన్నికైన వై.శ్రీనివాస్ రెడ్డి

### ఎంపీ రఘురాంరెడ్డి, మంత్రి పొంగులేటిలకు కృతజ్ఞతలు

### కొత్తగూడెం కేంద్రంగా నూతన రైళ్ల కోసం కృషి



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు సికింద్రాబాద్ డివిజన్ కమిటీ మెంబర్ గా కొత్తగూడెంకు చెందిన కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వై.శ్రీనివాస్ రెడ్డికి ప్రభుత్వం తరపుననామినేటెడ్ పదవి దక్కింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కొత్తగూడెం కేంద్రంగా కొవ్వూరు రైల్వే జంక్షన్, తిరుపతికి భద్రాచలానికి విజయవాడకు హైదరాబాదుకు నూతన రైళ్ల కోసం కృషి చేస్తానన్నారు. తనమీద నమ్మకం ఉంచి రైల్వే బోర్డు మెంబర్ గా నామినేట్ చేసిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డికి, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగూడెం కేంద్రంగా కొవ్వూరు రైల్వే లైన్ తో పాటు రైల్వే జంక్షన్ ఏర్పాటుకు, ప్రముఖ పుణ్యక్షేత్రాలు అయిన దక్షిణయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంకు రైల్వే లైను అదేవిధంగా తిరుపతికి కొత్తగూడెం నుండి ప్రత్యేక రైలు, కరోనా సందర్భంగా నిలిపివేసిన కొత్తగూడెం నుండి విజయవాడకు వెళ్లే రైలు దాంతో పాటుగా కొత్తగూడెం నుంచి కొల్లాపూర్ ఎక్స్ప్రెస్ తదితర రైళ్ళను పునరుద్ధరణ చేయాలని కేంద్ర ప్రభుత్వ పెద్దలకు, సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు త్వరలోనే కలిసి విజ్ఞప్తి చేయనున్నట్లు శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్గా ఎన్నికైన శ్రీనివాస్ రెడ్డిని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇతరపెద్దలు, శ్రేయోభిలాషులు అభినందించారు.

# జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనకు అంతా సిద్ధం..





### 900 కు పైగా ఎగ్జిబిట్స్ ప్రదర్శనలు..

### ప్రదర్శన ప్రాంగణాన్ని విక్రమ్ అంబాల సారాభాయ్ వేదికగా నామకరణం..

### ప్రదర్శనకు వీక్షించేందుకు నలుగురు మంత్రులు రాక..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – అన్నపురెడ్డిపల్లి వేదికగా భావిశాస్త్రవేత్తలతో సందడి చేయనున్నది. తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో జిల్లా స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రాజ్య స్థరీయ బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శనికి అంతా సిద్ధం చేసినట్లు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే జిల్లా విద్యాశాఖ అధికారి ఎమ్.వెంకటేశ్వరచారితో కలిసి ఎగ్జిబిట్స్ ప్రదర్శనకు విచ్చేస్తున్న విద్యార్థులకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన అశ్వరావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రం వేదికైందని, ఈ ప్రదర్శన చేయుటానికి జిల్లావ్యాప్తంగా 900 కు పైగా ఎగ్జిబిట్స్ రానున్నాయని ఆదివారం రాత్రి కల్లా ప్రదర్శనాన్ని చేరుకుంటాయన్నారు మూడు రోజులపాటు ఈ కార్యక్రమం జరుగుతాయన్నారు. 18 నుంచి మొదలై 20వ తేదీ వరకు జరుగుతుంది. సోమవారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్.వి పటేల్ ఐఏఎస్, జిల్లా విద్యాశాఖ అధికారులు, పలు శాఖల, నామినేటే సభ్యులు విచ్చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలోనే జరుగుతుందన్నారు. సోమవారం ఉదయం 8:00 కల్లా ప్రదర్శన సిద్ధమవుతున్నాయని, ఏడు అంశాలలో జూనియర్– సీనియర్ విభాగాల్లో ప్రదర్శనకు అవకాశం కల్పించామన్నారు. ఐటీడీఏ పరిధిలోని జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులను అధికారులు తీసుకువస్తారన్నారు. ఈ ప్రదర్శన ప్రాంగణాన్ని ప్రఖ్యాత శాస్త్రవేత్త విక్రమ్ అంబాల సారాభాయ్ వేదిక నామకరణం చేశామన్నారు. 18, 19 తేదీలలో ప్రదర్శించిన ప్రదర్శనలో ప్రథమ– ద్వితీయ– తృతీయ స్థానాలను ఎంపిక చేస్తామన్నారు. 19వ తేదీన పేరొందిన వివిధ శాస్త్రవేత్తలతో సదస్సు నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ప్రసంగన– ప్రదర్శన వివరించడానికి ఏర్పాటు చేస్తున్నామన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనతో పాటు ప్రత్యేకంగా జిల్లాకి ఎంపికైన ఇన్స్పైర్ ఎగ్జిబిట్స్‌ను కూడా ప్రదర్శన చేసి రాష్ట్రస్థాయికి ఎంపిక చేయనున్నారు ప్రథమ స్థానంలో నిలిచిన ప్రదర్శనలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. 20వ తేదీన ముగింపు కార్యక్రమంలో భాగంగా విజేతలకు బహుమతి ప్రధానం ఉంటాయని ఈ ముగింపు కార్యక్రమంలో విశిష్ట అతిథులు పాల్గొన్నారు. ఈ మూడు రోజుల కార్యక్రమంలో విద్యార్థుల ఎగ్జిబిట్ ప్రదర్శన వీక్షించేందుకు నలుగురు మంత్రులు విచ్చేస్తున్నారని తెలిపారు.

# సిఎంఓను కలిసిన ఎఐటియుసి ప్రతినిధి బృందం

### పలు సమస్యలను పరిష్కరించాలని సీఎంఓ కి వినతి



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు ఏరియా సింగరేణి ప్రధాన వైద్య శాలను ఆదివారం ఉదయం కొత్తగూడెం ప్రధాన వైద్య అధికారిని (సిఎంఓ) సుజాత తనిఖీ నిర్వహించారు. ఈక్రమంలో ఏఐటీయుసి గుర్తింపు సంఘం ప్రతినిధి బృందం సిఎంఓ ను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య పలు సమస్యలను పరిష్కరించాలని సిఎంఓ దృష్టికి తీసుకొచ్చారు. ప్రధానంగా ఇల్లందు ఏరియా కార్మికులు పిఎంఈ కొరకు ఇల్లందు వైద్యశాలకు వస్తే ఈసీజీ సరిగా రాలేదని కారణాలు చూపించి కొత్తగూడెంకు రిఫర్ చేసే విధానాన్ని మానుకోవాలని, కార్మికులు హృదయ రోగ సమస్యలపై హైదరాబాద్ రిఫర్ చెస్తున్నారు కాని హైదరాబాద్ డాక్టర్లు రాసిన ట్యాబ్లెట్స్ ఇల్లందులో లేక పోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. హైదరాబాద్ డాక్టర్లు రాసిన ట్యాబ్లెట్స్ ఇల్లందులో అందుబాటులో ఉంచాలని, ఇల్లందు హస్పిటల్ లొ స్పెషలిస్ట్ డాక్టర్లు నియమించాలని, సిబ్బందిని పెంచాలని, నాణ్యమైన మందులు ఇవ్వాలని కోరారు. స్టాఫ్ నర్సుల కొరత ఉందని, కొంతమందిని స్టాఫ్ నర్సులను నియమించాలని,వార్డు బాయ్ లను ఏర్పాటు చేయాలని, హస్పిటల్ లొ మెరుగైన సౌకర్యాలు కల్పించాలని పలు డిమాండ్లను సిఎంఓ దృష్టికి తీసుకు వెళ్లారు. సమస్యల పై వారు సానుకూలంగా స్పందించి త్వరగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్,జేకేఓసి ఫిట్ కార్యదర్శి సంజీవ చారి, బొల్లేద్దుల శ్రీనివాస్, తురాయి సతీష్ కుమార్, ఆర్ పైడి రాజు, ప్రతాప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
సోమవారం 18 నవంబర్ 2024

# బీసీ డెడికేషన్ కమిషన్ చైర్మన్‌కి వినతిపత్రం అందజేసిన లింగనబోయిన



**కల్లూరు సూర్య న్యూస్(నవంబర్17):**
ఖమ్మం నగరంలో కలెక్టరేట్ లో ఆదివారం జరిగిన బీసీ కులాల ప్రజాభిప్రాయ సేకరణలో కార్యక్రమంలో భాగంగా బీసీ డెడికేషన్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరావు కి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా తరఫున ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగన బోయిన పుల్లారావు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం అందజేశారు.. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాల్సిన అవసరం ఎంత ఉందని, అది జరగపోవటం వల్లే బీసీ సమాజంలో రాజ్యాధికారంలో వాటా రాకుండా పోతుందని ఇప్పటికీ గ్రామాల్లో బీసీలను కులాల కోరుతూ పిలుస్తు న్నారు. ఈ స్థాయి భేదాలు పోవాలంటే ఖచ్చితంగా చట్టసభల్లో రాజ్యాధికారంలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు వారి జనాభా ప్రకారం అందినాడే సమ సమాజం స్థాపన జరుగుతుందని స్వాతంత్ర ఫలాలు అందరికీ అందుతాయని అన్నారు. ఈ కులగనన ఒక మంచి పరిణామం అని దీనివల్లనే సమాజంలో కులాల వారీగా జనాభా లెక్కలు మాత్రం కాదు, వారి సామాజిక ఆర్థిక పరిస్థితి కూడా అర్థమవుతుందని, దాన్నిబట్టి ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు తీసుకురావడానికి అవకాశం ఉంటు ఒదని, ఈ దేశంలో కుల గణన ఎంతో అవసరమని అది స్వాతంత్రం రాకముందు కూడా జరిగిందని అని , ఇప్పుడు కూడా జరగాల్సిన అవసరం ఉందని, జరగపోవటం వల్లే స్థాయి భేదాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నల్ల మాస సుగుణ, ఖమ్మం టౌన్ ప్రెసిడెంట్ గద్దె వెంకటరామయ్య కేతనబోయిన నాగేశ్వరరావు తరితరులు పాల్గొన్నారు..

# కల్లూరు,తిరువూరు ఆటో యూనియన్ ఎన్నికల్లో మేడి ఘన విజయం

**– ఈ విజయం నాది కాదు, మీది**

**– పలు ఆటో యూనియన్ల వారికి శుభాకాంక్షలు తెలిపిన మేడిగడ్డ**



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 17**
కల్లూరు,తిరువూరు ఆటో అడ్డా యూనియన్ ఎన్నికల్లో మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గల ఖాన్ ఖాన్ పేట పేట గ్రామానికి చెందిన మేడి కుటుంబరావు ఘన విజయం సాధిం చారు. కుటుంబరావు ఆటో యూనియన్ అధ్య క్షులుగా గత రెండు సార్లు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు .మూడోసారి నాలుగోసారి ఎన్నికలు జరిగినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల జరిగిన 2 సార్లు, ఇనాన్మస్ 2 సార్లు కూడా కుటుంబరావు అధ్యక్ష పదవిని తన సొంతం చేసుకున్నారు. .అనంతరం కుటుంబరావు మాట్లాడుతూ ఈ విజయం నాది కాదు మీరు ఇచ్చిన విజయమైన అంటూ తన ఆనందాన్ని చాటుకుని వారికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు అందులో భాగంగా వారు స్వీట్స్ పంపిణీ చేసి భాణ సంచా కాల్చారు . అనంతరం కుటుంబరావుకు ఆటోవాలాలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోటి ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో సి ఎస్ ఐ చర్చి దగ్ధం

**– ఆరు లక్షల రూ" విలువ ఫర్నిచర్ వస్తువులు నష్టం**







**వైరాసూర్యమేజర్ న్యూస్:ఋ**
ఖమ్మం జిల్లా వైరా మండలం విప్పల మడక గ్రామం ఎస్సీ కాలనీ లోని చర్చిలో ప్రమాదవ శాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో క్లాత్ డెకరేషన్‌కు నిప్పంటుకొని 6 లక్షల రూపాయల విలువైన వస్తువులు ఫర్నిచర్ దగ్ధం అయింది విప్పలమ డక గ్రామంలోని ఎస్సీ కాలనీలో గల (సి ఎస్ ఐ) సెంట్ పాల్ చర్చి నందు అర్ధరాత్రి సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి క్లాత్ డెకరేషన్కు నిప్పం టుకొని 6 లక్షల రూపాయల విలువైన వస్తువులు దగ్ధ మయ్యాయని తీవ్ర ఆస్తి నష్టం వాటిల్లిందని చర్చి నిర్వాహకులు తెలిపారు.

# తెలంగాణ ప్రభుత్వం గౌడ సంఘాలకు కాటమయ్య కిట్లు పంపిణీ చేయాలి..

**–మండలాధ్యక్షుడు పొలగాని శ్రీనివాసరావు**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి నవంబర్ 17) తెలంగాణ ప్రభుత్వం గౌడ సంఘం కాటమయ్య కీర్తనలు వెంటనే పంపిణి చేయాలి.సింగరేణి మండలం గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ సమావేశం ఆదివారం జరిగినది.ఈ సమావేశంలో ముఖ్య ఉద్దేశం గౌడ గీత కార్మికుల సంక్షేమం కోసం కాటమయ్య సేఫ్టీ కిట్లు ప్రమాద బీమా పథకం ప్రభుత్వ సొసైటీ సభ్యత్వాలు గీత కార్మికులకు అందజేయాలని అలాగే గౌడ సంఘం మండల కమ్యూనిటీ హాల్ కొరకు సింగరేణి లోనే ఐదు గంటల భూమి కేటాయించాలని గౌడ కార్మికులకు మండలంలోని రెండు విభాగా లుగా ఐదు ఎకరాల భూమిని తాటి ఈత చెట్ల కొరకు కేటాయిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.సింగరేణి మండలం గౌడ కులస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఈ యొక్క కార్యక్రమాన్ని సింగరేణి మండలం జనార్కుల పోరాట సమితి మూకు దెబ్బ మండల అధ్యక్షులు పోలగాని శ్రీనివాసరావు జిల్లా కమిటీ సభ్యులు తాళ్ల శ్రీను గడ్డం మీది రామారావు మోకు దెబ్బ గ్రామ కమిటీ అధ్యక్షులు ఆరెల్లి రవి సలహాదారులు చీమలదారి సత్యం పాసిని నాగేశ్వరరావు కస గాని రామారావు కాస్త గాని సుబ్బయ్య కోటయ్య పబ్బుల శేషయ్య గాదే నవీన్ అనిగాని ఉపేందర్ అని గాని నవీన్ తాళ్లూరి కోటయ్య పానుగంటి విజయ్ ఆరేళ్ల నరసయ్య పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాల్సిందే

**– సీపీఐ నేత భాగం.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయాల్సిందే..**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు,హామీలు అమలు చేయాల్సిం దేనని సీపీఐ రాష్ట్ర నాయకుల భాగం హేమంతరావు అన్నారు. ఆదివారం కారేపల్లి మండలం భాగ్యనగరండాలో సీపీఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేయ కుండా పాలన సాగించాలన్నారు.రైతు భరోసా, రుణమాఫీపై రైత ంలు అందోళన లో ఉన్నారన్నారు.వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థ కార్పొరేట్ శక్తుల చేతి లోకి వెళ్తుందని, అదాని, అంబాని వంటి పారిశ్రామిక వేతల ఆర్థిక ప్రయోజ నాల కోసం ప్రధాని మోడీ విదేశీ పర్యటనలు చేస్తు న్నారని విమర్శిం చారు.దేశంలో నిరుద్యోగం, మతవిద్వేషాలు పెరి గాయన్నారు. బీజేపీ విధానాలు దేశాన్ని వెనకబాటుకు కారణమవుతు న్నాయన్నారు. కమ్యూనిస్టు పార్టీది వందేళ్ల చరిత్ర అని, ప్రజా ప్రయోజనాలు, అమరికలు లేని సమాజం సీపీఐ లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ సింగరేణి మండల కార్యదర్శి బోళ్ళ రామస్వామి, నాయకులు ఇస్లావత్ బావుసింగ్ తదితరులు ఉన్నారు.

# పారశాల స్వీపర్లకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి

**– ఖమ్మం జిల్లా ఏఐటియుసి ఉపాధ్యక్షులు వేము రాంబాబు డిమాండ్**



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 17 :**
పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయా లని ఖమ్మం జిల్లా ఏఐటి యుసి ఉపా ధ్యక్షులు వేము రాంబాబు ప్రభుత్వా న్ని కోరారు. కల్లూరు లోని ఆదివారం విజ్ఞాన్ విద్యాల యంలో జరిగిన పాఠశాల స్వీపర్ల సమావేశంలో ఆయ న మాట్లాడుతూ , గత మూడు నెలల నుంచి నూతనంగా పాఠశాలల్లో స్వీపర్లకు అతి తక్కువ వేతనాలు ఇస్తున్నారని అన్నారు వేతనాలను నేరుగా వారి ఖాతాలలో జమ చేయాలని పని భారాన్ని తగ్గించాలని అమ్మా ఆదర్శ కమిటీలకు సంబ ంధం లేకుండా వారిని పాఠశాలల్లో స్వీపర్లు గాఉంచాలని విద్యార్థిని విద్యార్థుల సంఖ్యను బట్టి కాకుండా నెలవారి వేతనం సగ టున రూ, 18000 ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర సర్కారును ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు దోమల దయాకరరావు అనంతరం మండల పాఠశాలల స్వీపర్ల నూతన ఏఐటీయూసీ సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు వేము రాంబాబు, షేక్ మలేఖ అధ్యక్షులు వేల్పుల కమల కార్యదర్శి, గొల్లమందల స్వరూప రాణి, ఉపాధ్యక్షులు ఎక్కిరాల మల్లయ్య, కోశాధికారి. లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాఠశాలల స్వీపర్లసమస్య ల పరిష్కారానికి కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు.

# పలు శుభకార్యాలకు హాజరుతుంబూరు దయాకర్ రెడ్డి, డా.కోట



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
మధిర నియోజ కవర్గంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి తో కలిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక కెవిఆర్ హాస్పిటల్ అధినేత డా.కోట రాంబాబు వివిధ శు భకార్యాలకు హాజం య్యారు. ముందుగా వ ంధిర మండలం నిదానపురం, వంగవీడు, అనంతరం బోనకల్ మండలం చిరునోముల మరియు ముదిగొండ మండలం పమ్మి, న్యూ లక్ష్మీపురం గ్రామాల్లో జరుగుతున్న వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేసి వారికి నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమాల్లో డీసీసీబీ డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వరరెడ్డి, దేవరపల్లి ఆనంతరెడ్డి, ఉమ్మినేని కృష్ణ, యన్నం కోటేశ్వరరావు, రంగా హనుమంత్ రావు, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, కటికల సీతారామి రెడ్డి, యట్టగుంట రమేష్, నీలం సంజీవరెడ్డి, భూక్యా సైదా నాయక్, అమరవాది సత్యనారాయణ రెడ్డి, వాకదాని కన్నయ్య, ఐలూరి జనార్ధన్ రెడ్డి, బండి వెంకటేశ్వర్లు, మీగడ శ్రీనివాస్, నాగార్జున రెడ్డి, బాగం నాగేశ్వరరావు %జూ%మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉభయ జిల్లాల్లో ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్:**
పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి సోమవారం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పర్యటించనున్నారు. తొలుత ఉదయం 10 గంటలకు ఖమ్మంలోని ఆరోగ్య హాస్పిటల్ లో ఆర్థో యాక్సిడెంట్ కేర్ యూనిట్ ను ప్రారంభిస్తారు. ఆ తర్వాత ఉదయం 11:30 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లికి చేరుకుంటారు. అక్కడ జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ను ప్రారంభిస్తారు. అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు పెనుబల్లి మండలం టేకులపల్లి లో ఓ శుభకార్యానికి హాజంవుతారు. ఆ తర్వాత మధ్యాహ్నం 2:30 గంటలకు తల్లాడ మండలం మిట్టపల్లి, మధ్యాహ్నం 3 గంటలకు నూతనకల్ గ్రామాల్లో మృతుల కుటుంబాలను ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి పరామర్శిస్తారు. సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు ఖమ్మం గటయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో ఎంపీ అందుబాటులో ఉంటారు. ప్రజలు, శ్రేణులను కలుసుకుంటారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు, కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా.. ఎంపీ క్యాంప్ కార్యాలయం నుంచి.. ఆదివారం ఓ ప్రకటన వెలువడింది.

# సామాన్యులకు అందుబాటులో రిక్రియేషన్ క్లబ్ కళ్యాణ మండపం

**– కేవలం రూ. 15 వేలకే అద్దెకు కళ్యాణ మండపం**
**–విలేకరుల సమావేశంలో రిక్రియేషన్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శిలు దొండపాటి వెంకటేశ్వరరావు, కట్టా గాంధీ..**



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
మధిర పట్టణ మెయిన్ రోడ్ లో రిక్రియేషన్ క్లబ్ కళ్యాణ మండపం సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కేవలం 15 వేల రూపాయలకే అన్ని రకాల శుభకార్యాలకు అద్దెకు అందుబాటులో ఉన్నట్లు రిక్రియేషన్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి వెంకటేశ్వరరావు కట్టా గాంధీ తెలియజేశారు. ఆదివారం కళ్యాణ మండపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏ.సి సౌకర్యాన్ని, భోజనశాల ప్రారంభోత్సవానికి ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మధిర మున్సిపాలిటీ చైర్పర్సన్ మొండితోక లత, ప్రముఖ కళాకారులు పుతుంబాక కృష్ణ ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎలాంటి తారతమ్యాలు లేకుండా ఎవరికైనా కళ్యాణ మండపము నందు శుభకార్యములు జరుపుకొనుటకు సామాన్య ప్రజలను దృష్టిలో ఉంచుకొని కేవలం 15 వేల రూపాయలకే అద్దెకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మధిర పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఇంజనీరింగ్ వైద్య విద్యలలో అత్యంత ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్ ఏర్పాటు చేస్తున్నట్లు రీక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు దొండపాటి వెంకటేశ్వర ప్రకటించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ క్లబ్ అభివృద్ధికి అధ్యక్షులు దొండపాటి వెంకటేశ్వరావు చేసిన కృషిని కొనియాడారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు మొండితోక జయకర్, కళ్యాణం పుల్లారావు, కరివేద సుధాకర్, ములకలపల్లి మోహన్ రావు గడ్డం రమేష్, కొంకా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు

**–సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు**



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్) :**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక ఆ పార్టీ కార్యాలయం లో ఆదివారం సిపిఎం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుటుంబ సమగ్ర సర్వే పేరుతో నిర్వహిస్తున్న సర్వే కొంత గందరగోళంగా ఉందన్నారు. ప్రజా పాలనను గాలికి వదిలేసి కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలతో పరిపాలన చేస్తుందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. సిపిఎం జిల్లా మహాసభల త్వరలో సత్తుపల్లిలో జరగనున్నట్లు తెలిపారు. సిపిఎం ప్రజా పోరాటాలపై దృష్టి పెట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభలలో సమస్యలను గుర్తించి ఆ సమస్యల పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి ప్రజా పోరాటాల నిర్వహిస్తామన్నారు. కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడానికే ప్రాధాన్యత ఇస్తున్నారు తప్ప ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రాధాన్యత ఇవ్వటం లేదని విమర్శించారు. జిల్లాను సస్యశ్యామలం చేసే ప్రాజెక్టుల గురించి జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్న ఉపయోగం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గళం ఇవ్వాలని అప్పుడే పాలకులు తల ఒగ్గుతారన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు మండల కార్యదర్శి కిలారి సురేష్ నాయకులు బంధం శ్రీనివాసరావు, గుగులోతు నరేష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు పెరిక కులస్తుల వారికి వర్తించాలి....

**–పందిళ్ళపల్లి లో పెరిక కుల వన సమారాధనలో.**
**–జిల్లా అధ్యక్షులు గజవెల్లి సత్యనారాయణ.**
**–గ్రామ నూతన కమిటీ ఎన్నిక....**







**చింతకాని సూర్య మేజర్ న్యూస్:–**
ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు అన్ని కూడా పెరిక కులస్తుల వారికి అందేలా చూడాలని పెరిక కులం జిల్లా అధ్యక్షులు గజవెల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలో పందిళ్ళపల్లి గ్రామంలో కార్తీక మాసం సందర్భంగా పెరిక వారి వన సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం పందిళ్ళపల్లి గ్రామ శివారులో గల మామిడి తోటలో ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ పెరిక కులం బీసీ కులాలలో 037 క్యాటగిరీలో ఉందని ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకాన్ని మనకు వర్తించాలి అంటే మనమందరం ఐకమత్యంగా పోరాడాలని తెలిపారు. బీసీ కులాలలో అనేక ఉపకులాలు ఉన్నప్పటికీ అందులో ఒకటిగా పెరిక కులం ఉందని తెలిపారు పెరిక కులస్తులు అందరూ అంకితభావంతో ఉండాలని తెలిపారు దినదిన అభివృద్ధి చెందేందుకు ఐకమత్యంతో ఉండాలని ప్రభుత్వం నుండి రాబోయే అన్ని రిజర్వేషన్లలో భాగస్వామ్యం పొందేలా ఉండాలని తెలిపారు. అనంతరం పెరికకుల నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా మండే వెంకటేశ్వర్లు కార్యదర్శిగా మండే కోటేశ్వరరావు ఉపాధ్యక్షుడిగా మండే రామలింగయ్య తోపాటు మరో 20 మందితో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకంలో పెరిక కులానికి వాటా కోసం పోరాడుతామని కులం యొక్క సమస్యలపై గ్రామస్తులను కలుపుకొని పరిష్కారం కోసం పోరాడడతామని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల లింగేశ్వరరావు కోశాధికారి పత్తిపాటి వెంకటేశ్వర్లు ఖమ్మం నగర అధ్యక్షులు గజ్జల వెంకన్న మండే వీర హనుమంతరావు బెడద సత్యనారాయణ మండే కోటయ్య మండే కృష్ణయ్య బాలు గురవయ్య మండే యేసు నాగయ్య మండే చంద్రయ్య చింతాల వరదయ్య చింతల రామారావు బాలు శాంతయ్య మండే అప్పారావు మండే బాబురావు మండే రాధాకృష్ణ మండే రవి తదితరులు పాల్గొన్నారు. పందిళ్ళపల్లి గ్రామ పెరిక కులస్తుల నూతన కమిటీ అధ్యక్షులుగా కార్యదర్శులుగా మండే వెంకటేశ్వర్లు మండే రామకోటేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది వారితోపాటు ఈ కమిటీని 21 మంది సభ్యులతో ఏర్పాటు చేయడం జరిగిందని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పెరిక కులస్తులందరూ హాజరయ్యారు. తెలిపారు.

# ఆదివారం బోడేపూడి వైద్య శిబిరం113 నెల విజయవంతం



**–శీతాకాలం సీజన్లో గుండె జబ్బు బాధితులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి, –డాక్టర్ చీకటి భారవి బొంతు రాంబాబు**

**వైరాసూర్యమేజర్ న్యూస్ః–**వైరా సిపిఎం కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో ప్రతి నెల మూడోవ ఆదివారం జరిగే బోడేపూడి వైద్య శిబిరం 113 నెల క్రమం తప్పకుండా విజయవంతం గా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు చీకటి భారవి బోడేపూడి కళానిలయం కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ శీతాకాలంలో షుగర్ పేషంట్స్, గుండె జబ్బు,అస్తామా బాధితులు సీజన్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు, దీర్ఘ కాలిక వ్యాధులు ఉన్నవారు ఉదయం పొగమంచు సమయం లో బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు, తరచూ శుభ్రమైన మంచి నీళ్ళు వేడి చేసుకొని త్రాగడం, వేడి ఆహారపదార్థాలు కు ప్రాధాన్యత ఇవ్వాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, సుంకర సుధాకర్ తోట నాగేశ్వరరావు, చింత నిప్పు చలపతిరావు, బొంతు సమత, గుడిమెట్ల రజిత,మాదినేని రజినీ, గుడిమెట్ల మోహన్ రావు పాసగుల పాటి చలపతిరావు,కంభంపాటి సత్యనారాయణ, యనమద్ది రామకృష్ణ, మందడపు నాగేశ్వరరావు,పూనాటి సూరయ్య, మల్లెంపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ అమలుపై ప్రభుత్వానికి నివేదిక సమర్పణ.....











**-తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేషన్ కమీషన్ చైర్మన్ బూసాని వేంకటేశ్వర రావు**

**-స్థానిక సంస్థల ఎన్నికలలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ లు**

**-ఖమ్మం కలెక్టరేట్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లా వివిధ సంఘాల నుంచి స్థానిక సంస్థలు రిజర్వేషన్ దామాషాపై అభిప్రాయాలను తెలుసుకున్న కమీషన్ చైర్మన్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

స్థానిక సంస్థలలో రిజర్వేషన్ అమలు చేసేందుకు వివిధ సంఘాల నుండి వచ్చిన ప్రతిపాదనలను క్రోడీకరిస్తూ నివేదికను ప్రభుత్వానికి నిర్ణీత సమయంలో సమర్పిస్తామని తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేషన్ కమీషన్ చైర్మన్ బూసాని వేంకటేశ్వర రావు అన్నారు.ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థలలో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల గుర్తింపును పేర్కొనే అంశంపై ఉమ్మడి జిల్లా పరిధిలో నిర్వహించిన బహిరంగ విచారణలో తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేషన్ కమీషన్ చైర్మన్ బూసాని వేంకటేశ్వర రావు, సెక్రటరీ బి. సైదులు, ఖమ్మం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి పాల్గొనా న్నరు.మొదట కలెక్టరేట్ ఆవరణలో రిజిస్ట్రేషన్ సెంటర్, నమోదు కేంద్రంను కమిషన్ చైర్మన్ పరిశీలించారు. అనంతరం వివిధ సంఘాలు, వ్యక్తుల నుండి విజ్ఞాపణలు స్వీకరించారు. కమీషన్ చైర్మన్ కు వడ్డెర సంఘం ప్రతినిధులు, సంచార జాతుల ప్రతినిధులు, విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ సంఘాలు, ముస్లిం, మైనారిటీ, మత్స్యకారుల సంఘం, ఆల్ ఇండియా ఓబిసి కులాల, పూసల, చాకలి, దుదెకులు, యాదవ, గొల్ల కురుమ, సంచార ముస్లిం జాతి, కుమ్మరి, ఎంబీసీ సంఘాల ప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు స్థానిక సంస్థలలో రిజర్వేషన్ దామాషా అమలు, తమ వర్గాలకు ఉన్న వివిధ సమస్యలపై అభిప్రాయాలు తెలుపుతూ విజ్ఞాపణలు అందజేశారు. ఈ సందర్భంగా కమీషన్ చైర్మన్ బూసాని వేంకటేశ్వర రావు మాట్లాడుతూ, స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతుల ప్రజల రిజర్వేషన్ దామాషా ఖరారు చేసేందుకు ప్రభుత్వం డెడికేటెడ్ బీసీ కమిషన్ ను ఏర్పాటు చేసిందని తెలిపారు. రిజర్వేషన్ సంబంధిత అంశాలు మాత్రమే తెలియ జేయాలని, మిగిలిన అంశాలు బీసీ కమీషన్ పర్యటనలో తెలపాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సర్వేలో విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ క్రింద వృత్తుల జనాభా వివరాలు విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ క్రింద నమోదు చేసి గుర్తించాలని కోరగా, ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని కమిషన్ చైర్మన్ తెలిపారు. కార్పొరేటివ్ సొసైటీ యాక్ట్ కింద నిర్వహించే ఎన్నికలు రాష్ట్ర ఎన్నికల సంఘం పరిధిలోకి రావని, ఆ అంశం తన పరిధిలో లేదని అన్నారు. స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ దామాషా అమలుపై వివిధ సంఘాల ప్రతినిధుల నుంచి సేకరించిన ప్రతిపాదనలు, అభిప్రాయాలను ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం నెలలో నివేదిక ఇవ్వనున్నట్లు చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ ఉప సంచాలకులు వి. రమేష్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల బిసి సంక్షేమఅధికారులు జి. జ్యోతి, ఇ.ఇందిర, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, సహాయ బిసి సంక్షేమ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపులు సంఘటితంగా ముందుకు సాగాలి:ఆర్జేసి కృష్ణ





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

మున్నూరు కాపులు సమస్యల పరిష్కారం కోసం సంఘటితం గా ముందుకు సాగాలని ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండాల కృష్ణ సూచించారు.ఆదివారం తనికెళ్ళ గ్రామంలో జరిగిన మున్నూరు కాపు కులస్థుల వన సమారాధన కార్యక్రమం లో ఆయన అతిధి గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపు కులస్తులు సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు.మున్నూరు కాపు కులస్తులు బీసీ కులాల వారిని కూడా కలుపుకొని కులస్తుల అభివృద్ధి కి పాటుపడాలని అన్నారు.సమస్యలతో వచ్చే కులస్తుల కు అండగా నిలవాలని సూచించారు.ప్రతీ ఒక్కరూ చైతన్యం పెంపొందించుకుని సామాజికంగా,రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని అన్నారు.అదేవిధంగా ఎదురయ్యే అసమానతలను ఎదురించి ముందడుగు వేయాలని అన్నారు.కులబాందవులకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్ల వేళలా సిద్ధంగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గొర్రె శ్రీనివాస రావు, శెట్టి పల్లి వెంకటేశ్వర రావు,కట్ల రంగారావు, రోకటి సురేష్, రాంశెట్టి రాంబాబు,ఎర్రి నర్సింహారావు,పేలప్రోలు శివ శంకర వర ప్రసాద్,యాసా మునేశ్వర రావు, భోపాలరావు,తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపులు ఐక్యంగా ఉండాలి..ఆర్ జే సి కృష్ణ

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



మున్నూరుకాపులు అందరూ ఐక్యంగా ఉంటేనే రాజకీయ బౌష్యత్ వుంటుందని అసంఘం పెద్దలు ఆర్ జే సి కృష్ణ అన్నారు. మండలంలోని తనికెళ్ళ గ్రామంలో ఆదివారం మున్నూరుకాపుల వనసమరాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ యొక్క కార్యక్ర మానికి తరలి వచ్చిన కులబందువులను ఉద్దేశించి గుండాల (ఆర్ జే సి). కృష్ణ మాట్లాడుతూ..మన సంఘం నాయకులు రాజకీయంగా చాలా వెనుకబడటానికి ప్రధానంగా సంఘం సామాజిక కార్యక్రమాలు చేయక,ఐక్యత లేకపోవడం ప్రధాన కారణమన్నారు.వనసమరాధ సమయంలో కాకుండా అప్పుడప్పుడు కార్యక్రమాలు,సమావేశాలు నిర్వహించాలని సంఘం బలోపేతానికిప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు.సమారాధన ముందు బండి.చిన్నవెంకయ్య దంపతులు చేత ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు.లేడ బోయిన.గోపాల్ రావు అధ్యక్షతన నిర్వహించిన ఈకార్యక్రమంలో యాస.మూణేశ్వరావు,గడల.రామారావు,సెట్టిపల్లి.వెంకటేశ్వర్లు,.రంగారావు,యాస.నరసింహారావు,సురేష్,డాక్టర్ పెదమల్ల.సురేందర్,సైదులు,నరసింహారావు,బండి .లక్ష్మీనారాయణ ,శ్రీను,వరప్రసాద్ పాల్గొన్నారు.

## రాజ్యతండా గ్రామంలో కనులపండుగా మహాపడిపూజ..

**-హాజరైన మల్లు.నందిని,తుంబురి.దయాకర్ రెడ్డి**

**కొణిజర్ల సూర్య(మేజర్ న్యూస్)**









సర్దార్(సిద్దు)గురుస్వామి ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిర్వహించిన అయ్యప్ప స్వామి మహాపడి పూజా కార్యక్రమం విజయవంతం అయ్యింది.మండలంలోని రాజ్యతండా గ్రామానికి చెందిన అయ్యప్ప భక్తుడు మూడ్.సిద్దు గురుస్వామి గత 18ఏడ్ల నుండి అయ్యప్ప సేవకునిగా,భక్తుడిగా వుంటూ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆ స్వామి సన్నిధిలో మహా పడిపూజ కార్యక్రమానికి సంకల్పించి శబరిమలై సంప్రదాయంతో గ్రామంలోని దేవుణ్ణి మాన్యం స్థలంలో అంగరంగ వైభోగంగా అన్ని అంగులతో ఏర్పాటు చేసి మండలంలో ఎక్కడ చేయని విధంగా బారి సెట్టింగ్ తో కేరళ గురు స్వాములు దేవ్.నారాయణన్ పొట్టి ,బాలకృష్ణన్ గురు స్వామిల చేత పూజాకార్యక్రమాలు నిర్వహించారు.శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు సిద్దు గురు స్వామి ఇంటివద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.గణపతి పూజతో ప్రారంభమై శరణ ఘోష వరకు శరణాలతో పడి పూజ ప్రాంగణం మాల ధారణ స్వాములు,వివిధ గ్రామాలనుండి వచ్చిన భక్తులు స్వరాలతో హెూరెత్తింది.పడి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతి దులుగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,ఆర్థిక శాఖామంత్రి మల్లు. భట్టివిక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు.నందిని హాజరై కార్యక్రమాని వీక్షించారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుంబూరి.దయాకర్ రెడ్డి, బొర్ర.రాజశేఖర్,డాక్టర్ కూరపాటి.ప్రదీప్ కుమార్,నాయకులు శ్రీనివాసరావు,గాలిబ్ పాషా ,బీలీఫ్ హాస్పటల్ చైర్మన్ రమాదేవి పాల్గొన్నారు .పడి పూజ కార్యక్రామానికి ప్రత్యేక ఆకర్షణగా మల్లు.నందిని నిలిచారు.ముఖ్య అతిధులుగా వచ్చిన ఆమె పడిపూజ కార్యక్రమం అయిపొయ్యే వరకు పూజ పీఠం వద్దనే కూర్చున్నారు.వచ్చిన అతిధులుగా వచ్చిన నందిని,దయాకర్ రెడ్డి కి వేదమంత్రాలతో మెల్ల తాళ్ళలమధ్య స్వాగతం పలికారు.శాలువాలు కప్పి ఘనంగా వారిని సన్మానించారు. మూడ్.సిద్దుగురుస్వామి ఆయన సతీమణి వసంత లు శరణఘోష విన్పించి ఆ హరిహర సుతుని ఆ అయ్యప్ప స్వామికి నైవేద్యంగా సమర్పించి 18 పడిమెట్ల పై సిద్దు స్వామి సతి సమేతంగా దీపాలు వెలిగించి ఆస్వామి ఆశీస్సులు పొందారు.సిద్దు స్వామి ఇద్దరు పిల్లలు వేషధారణతో ప్రత్యేక ఆకర్షణగా సందడి చేసారు.సంగీత దర్శకులు తాండ్ర. సుధాకర్, బాలకృష్ణ బృందం పాల్గొన్నారు. సాయంత్రం ప్రారంభించిన పడిపూజ కార్యక్రమం లో చుట్టుపక్కల గ్రామాల నుండి తండోప తండాలుగా భక్తులు హాజరైనారు.వివిధ గ్రామాలనుండి గురుస్వాములు,స్వాములు పాల్గొన్నారు.సాయంత్రం ప్రారంభమై మధ్యరాత్రి 12 గంటలవరకు నిర్వహించిన పూజల్లో పాల్గొన్న భక్తులు హారతిని తీసుకొని అయ్యప్పస్వామిని దర్శించుకున్నారు. రాజ్యతండా పీఠం గురుస్వాములు గుగులోతూ. కోక్య,భరత్, మూడ్. సురేష్,లాలు,పుప్పాల .నరసింహారావు, రవి,నాగేశ్వరావు, దాంగాని.శ్రీను,రామూర్తి,సాయిబాబా, శంకర్,సత్యనారాయణ వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు,అలపహారం ఏర్పాటు చేసారు.

# భూ పోరాటాల వల్లే పేదవాడికి కడుపునిండా తిండి, బట్ట, నివాసం

**– ఎర్రజెండా ఉన్నంతకాలం దోపిడీపై పోరాడుతూనే ఉంటాం : ఏజె రమేష్**

**– పేదవాడికి భూమి దక్కాలంటే భూ పోరాటాలను ఉధృతం చేయాలి , – మాజీ ఎంపీ మీడియం బాబురావు**








**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –**

టేకులపల్లి మండల సిపిఎం పార్టీ కార్యాలయం వద్ద 7 వ మండల మహాసభ భట్టు పాపయ్య నగర్, దేవులపల్లి యాకయ్య, గుగులోత్ ధర్మా ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా టేకులపల్లి మండల కేంద్రం బోడురోడ్డు సెంటర్ లో సీపీఎం జెండా ను మాజీ ఎంపీ మీడి యం బాబురావు ఆవిష్కరణ చేశారు. అనంతరం మండల కేంద్రము నుండి సీపీఎం కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. మహాసభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అమరవీరులకు పూలమాలలు వేసి ఘన ంగా నివాళులు అర్పించారు. మండల మహాసభ లో ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ మీడియం బాబురావు పాల్గొని మాట్లాడుతూ భూమిపై ఉన్న సకల సమస్యలకు పరిష్కరించబడాలంటే మార్క్సిజమే ఎర్రజెండా సిద్ధాం తమే ఒకటే మార్గమన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్యం అనంతరం నుంచి జరిగిన అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ కేంద్ర రాష్ట్ర పాలకవర్గాల విధానాలపై ఎప్పటికప్పుడు విశ్లేషణ చేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు నిర్మిస్తున్న చరిత్ర సిపిఎం పార్టీ దేనని ఆయన కొనియాడారు. కార్పొరేట్ ప్రైవేటు శక్తులు ఒక్కటే ప్రభుత్వ రంగాలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, కార్పొరేట్ శక్తులకు రెడ్ కార్పొరేషన్, రెడ్ కార్పెట్ విడిచి ప్రజల్ని దోచుకుంటున్నారని విమర్శించారు. ఇటు వంటి దోపిడీకి అనుకూల విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వారి చరిత్ర అంతా ప్రజల్ని మోసం చేయడమేనని ఆయన తెలిపారు. వీటిని ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రజలను చైతన్యం చేసి పోరాట రూపంలో రావడానికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక రకాల ఉద్యమాలు నిర్మిస్తున్నామని అని ఆయన తెలిపారు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తూ ప్రజలందరికీ ఆర్థిక సమస్యలను సృష్టిసు ్తన్న విధానాలపై ప్రజా పోరాటాలకు పదును పెట్టాలన్నారు ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, సింగరేణి బొగ్గు సంస్థలు, విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటు శక్తులకు అప్పజెప్పే పద్ధతికి వ్యతిరేకంగా, ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుట కోసం నేటికీ కొనసాగుతున్న ఉద్యమ నేపథ్యంలో సీపీఎం పార్టీ, వామపక్ష పార్టీలు కొనసాగిస్తున్న పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రైవేటు సంస్థల్లో సైతం ఆర్థిక సమస్యలు తలెత్తి, ఉద్యమాల బాట పట్టిన చరిత్ర తమిళనాడు శాంసంగ్ కంపెనీ కార్మికుల విజయం సాధించిన చరిత్ర ఉందన్నారు. ప్రజలకి అవసరమైన భూమి, బట్ట, నివాసం, తిండి అన్ని కావాలంటే భూ పోరాటాల ద్వారానే సాధ్యం అవుతాయన్నారు. భూమి పైన జరుగుతున్న ఉద్యమాలు నడిపిస్తూ.. విజయాలు సాధిస్తున్న చరిత్ర అంతా ఎర్ర జెండాకే ఉందన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె రమేష్ మాట్లాడుతూ భూ నిర్వాసితుల పోరాటం దశల వారీగా చేస్తున్న ఉద్యమాలు, కోర్టుకు వెళ్లి న్యాయ పోరాటం ఫలితంగా హైకోర్టు స్పందించిన తీరు అభినందనీయం అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న విద్యా వైద్యం, నిరుద్యోగం సమస్యలు పై ఆందోళన పోరాటాలు నిర్మాణం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచి సంవత్సరం గడిచిందనీ, ఉచితాల పేరుతో ప్రజల్ని మభ్యపెట్టే మాయమాటలు చెబుతున్న మాటలను బట్టి చూస్తుంటే ఒక్క సమస్య పరిష్కారం చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని విమర్శించారు. భూ సమస్యలకు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అధ్యయనం చేస్తూ, పోరాటాలకు పదును పెట్టాలని, సమస్య పరిష్కారం అయ్యే వరకు ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మహాసభలో గత రెండేళ్ళ కాలంలో చేసిన కృషి, విజయాలు, అపజయాలు , గుణపాఠాలు తీసుకొని భవిష్యత్తులో మరింత పదును పెట్టే విధంగా ఉద్యమాలు ఉధృతం చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్, మండల నాయకులు ఈసం నరసింహారావు, కడుదుల వీరన్న, పూనెం స్వామి, పూనెం చంద్రశేఖర్, దొడ్డ సంపత్, పాయం వెంకన్న, జోగ రాంబాబు, పూనెం రాంబాబు, జోగ దశరథ్, దొడ్డ సావిత్రి, చుక్కమ్మ, కడుదుల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# నాగుల్‌మీరా దర్గాలో ఘనంగా ఉర్సు ఉత్సవాలు



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం ప్రశాంత్ నగర్ మిషన్‌కాలనీలో గల నాగులమీరా దర్గా ఉర్సు ఉత్సవాలు దర్గా మాలిక్ శివ వారి బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం 14 నెంబర్ నుండి రామవరం పురవీధులలో దర్గా నిషాని గుర్రాలపైడప్పు వాయిద్యాలు' నృత్యాలు 'కోలాటాలు' చేస్తూ పుర ప్రజలు,అభిమానులు సంతోషాలు కేరింతలతో భక్తులతో తీసుకొని వచ్చి, మూడు రోజులపాటు ఉర్సు ఉత్సవాలు రంగ రంగ వైభవంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జడ్పీ మాజీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, రాష్ట్రకాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, ఐఎన్‌టియుసి కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ పాల్గొని వక్తలు మాట్లాడుతూ అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలని, కులమతాలకు అతీతంగా హిందువులు ముస్లింలు అని తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వామి అవుతూ పాల్గొనడం చాలా ఆనందదాయకమని, శివతో పాటు దర్గా ఆర్గనైజర్స్ అందర్నీ అభినందిస్తూ అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ రాంబాబు, అర్జున్‌రావు, అంతోటిపాల్, రుక్మిణి, నాగేశ్వరరావు, కనకరాజు, కొమరయ్య, సుందర్‌రాజు, తొగర్ రాజశేఖర్, శ్రీదేవిబాబు, కృష్ణ, బోడ గణేష్, జానీమియా, హరిసింగ్, అబ్బాస్, మోహన్, రమేష్, శ్రీనివాస్, అత్తర్, ఈశ్వర్, యాకూబ్‌పాషా, రాజశేఖర్, శ్యామ్, రవి, శేఖర్, దర్గా భక్తులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ నెల 23న నల్గొండ మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

**– గోడపత్రికలను ఆవిష్కరించిన రాష్ట్ర సెక్రటరీ జనరల్ మధుసూదన్‌రావు**



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –**

ఈ నెల 23 న నల్లగొండలో జరుగు మాల–మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం సమావేశం గోడ పత్రికలను రాష్ట్ర మాల మహానాడు సెక్రెటరీ జనరల్, ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ ఎస్.మధుసూదన్‌రావు (చిన్ని) ఆవిష్కరించారు. ఆదివారం సింగరేణి ఎస్సి, ఎస్టి ఉద్యోగస్తుల వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాల యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు అధ్యక్షులు, తెలంగాణ ఎస్సి రాష్ట్ర వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో –కన్వీనర్ తాళ్ళపల్లి రవి సూచనలు, ఆదేశాల మేరకు గోడ పత్రికలు, కరపత్రాలు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నెల 23 న మధ్యాహ్నం 12 గంటలకు నల్లగొండ జిల్లా ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో జూలకంటి ఇంద్రారెడ్డి ఫంక్షన్‌హాల్, సాగర్ రోడ్, నల్లగొండలో జరుగు ఆత్మీయ సమ్మేళనం సభకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి మాల సోదరులు, సోదరీ మణులు, యువకులు, విద్యార్థులు, అభిమానులు మాల ఉప కులాల వారు అందరూ భారీగా తరలివచ్చి ఆత్మీయ సమ్మేళనం సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు కార్యదర్శి కూరపాటి రవీందర్, జిల్లా మాల మహానాడు మహిళా అధ్యక్షురాలు, ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మహిళా కన్వీనర్ మేరుగు అనసూర్య, కొత్తగూడెం పట్టణ మాల మహానాడు అధ్యక్షులు శనగ ప్రభాకర్, గాదం రాజేందర్, పోచంపల్లి సురేష్, శనగ పుల్లయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి మేతిని లక్ష్మి, జిల్లా మహిళా అధ్యక్షులు నక్కా సృజన, ఎస్.కృష్ణ, కె.దేవస్వామి, ఆర్.స ంజీవరావు, బి.తమ్మారావు, బి.శ్రీనివాస్, పాల్గొన్నారు.

# మోటర్ కాపర్ వైర్ దొంగల అరెస్టు

**ఖమ్మం సూర్య బ్యూరో**



కూసుమంచి మరియు నేలకొండపల్లిలలో మోటార్ దొంగతనాలు చేస్తున్న వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 20 కేజీల కాపరు వైరు మరియు రూ.70,000 డబ్బులు మరియు మోటార్ సైకిల్ స్వాధీన పరుచుకోనైనది. కూసుమంచి శివారు లో గల క్రషర్ వద్ద వాహనాల తనిఖీ లో మోటర్ సైకిల్ మీద వస్తున్న ఇద్దరు వ్యక్తులు అయిన లచ్చు మరియు శంకర్ లను ఆపి పరిశీలించగా వారి వద్ద 20 కేజీల కాపరు వైరు దొరికినది. అట్టి వైరు పాలేరు శివారు లో దొంగతనం చేసినదని ఒప్పుకొని ఇంతకముందు కూడా మోటార్లు దొంగతనం చేసినారని తెలిపినారు. వారు మోటర్ లోని కాపర్ వైర్లను తీసి నాయకనగూడెం కి చెందిన నాగేశ్వరావుకి అమ్ముతారు అని తెలిపినారు. ముగ్గురు కలిసి పథకం ప్రకారం మోటార్ దొంగతనాలు చేస్తున్నారు అని తెలిపినారు. నాగేశ్వరావు అట్టి నేరం ఒప్పుకొని తను కాపర్ వైర్ హైదరాబాద్ లోని యాది ఏ మహేష్ కు అమ్మగా వచ్చిన దొంగ సొమ్ము రూ. 70000/- ను అతని వద్ద నుండి స్వాదీన పరుచుకోనైనది. వీరు మొత్తం (28) విద్యుత్ మోటార్లు దొంగిలించి అందులోని కాపర్ వైరును వేరుచేసి ఒక్కొక్క మోటార్ కాపర్ వైరు & స్క్రాప్ రూ.3000/- లకు అమ్మినారు. అట్టి వ్యక్తులను ని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపనైనది. నిందితుడిని పట్టుకోవడం లో ప్రతిభ కనబరిచిన SI నాగరాజు, constables శ్రీశైలం, గోపి, HGs రాంబాబు, రమేష్ లను కూసుమంచి CI సంజీవ అబినందిచినారు.

**నిందితుల వివరాలు:**



1) దానబోయిననాగేశ్వరరావు, S/Oమల్లయ్య, వయసు:35 సంవత్సరాలు, కులం: హెూలీయదాసరి, వృత్తి: పాత ఇనుప సామానుషాపు R/0నాయకన్గూడెం
2) భూక్య శంకర్, S/o సీనయ్య, వయసు: 36 సంవత్సరాలు, వృత్తి: వ్యవసాయం R/o రాయకుంట తండా గ్రామం, మోతే మండలం.
3) గుగులోతు లచ్చు, S/o రామోజీ, వయసు: 37 సంవత్సరాలు, వృత్తి: వ్యవసాయంR/o గోపతండ గ్రామం మోతే మండలం.
4) జోగు యాది ఏ మహేష్ R/0 హైదరాబాద్ absconding

1) మోటార్ సైకిల్
2) 20 కేజీల కాపర్ వైర్
3) 70000/-

# ధాన్యం కొనుగోళ్లపై అధికారుల కుంటి సాకులు

**– పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టుంది రైతు పరిస్థితి**

**– ఖమ్మం బిజెపి పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టుంది రైతు పరిస్థితి అని ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు అన్నారు. పెనుబల్లి మండల బిజెపి అధ్యక్షులు బొర్రా నరసింహారావు ఆధ్వర్యంలో ఆదివారం పెనుబల్లి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను బిజెపి నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా నంబూరి మాట్లాడుతూ..ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లక్షల ఎకరాల్లో పండించిన వరి పంటకు ప్రభుత్వం నిర్ణయించిన తేమ శాతం 17 ఉన్న రైతు దగ్గర నుంచి వరి పంటను కొనాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆదేశాలు ఉన్నా 11, 12 శాతం ఉన్న ధాన్యాన్ని కూడా అధికారులు సేకరించడం లేదని ఆరోపించారు. కారణం అడిగితే మిల్లర్లు తీసుకోవడం లేదని కుంటి సాకులు చెబుతున్నారని తెలిపారు. పక్క జిల్లాల నుంచి వచ్చిన ధాన్యాన్ని మాత్రం గుట్టు చప్పుడు కాకుండా తీసుకుంటున్నారని 15 రోజుల క్రితం నుంచి తూర్పార మిషన్లతో ధాన్యాన్ని శుభ్రం చేసి కల్లాలలో అమ్మకానికి సిద్ధంగా ఉంచిన ధాన్యం ఎప్పుడు వర్షం వస్తుందో తెలియక రైతు అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నాడని అన్నారు. రైతులకు రూ. 500 బోనస్ అక్కర్లేదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ధరకు ఇస్తామన్నా కానీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అధికారులు దళారులతో కుమ్మక్కయి ధాన్యం కొనుగోలు చేయకుండా కొర్రీలు పెడుతున్నారని రైతులు వాపోతున్నారని రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా కళ్ళు తెరిచి కల్లాల్లో కుప్పలు కుప్పలుగా ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ధాన్యం కొనుగోలు కాకపోవడం వల్ల మిర్చి పంట వేయాలా వద్దా అన్న డైలమాలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మహేష్, మండల ప్రధాన కార్యదర్శి ఓరుగంటి రాము, తదితరులు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వర ఆలయానికి లక్ష రూపాయలు విరాళం అందించిన

**–రాజేశ్వరపురం మాజీ సొసైటీ చైర్మన్ దండా ప్రవీణ్**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం మాజీ చైర్మన్ దండా ప్రవీణ్ ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేవుడు దయ కొరకు ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో ప్రయాణిస్తూ దేవుడు ఆశీర్వాదాలు పొందాలని అన్నారు.దేవుడి దయవలన గ్రామంలో పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధికి పాటు పడాలన్నారు.గీత కార్మికులకు కంఠ మహేశ్వరుడి ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం నిర్వహణ కమిటీ సభ్యులు ప్రవీణ్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబురి దయాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మాజీ సర్పంచ్ ఎర్రబోయిన నర్సయ్య, పాలేరు సేవాదల్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు,శ్రీ కంఠ మహేశ్వర దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిషేదాలు కాదు అలయాన్ని అభివృద్ధి చేయండి..

**–జాతరలో సౌకర్యాలు కల్పించటంలో శ్రద్ధ చూపండి..**

**–ఆలయ భూములపై అనుమానాలు నివృత్తిచేయండి– సీపీఐ(ఎం)**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**






సింగరేణి(కారేపల్లి నవంబర్ 17) మండలంలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కోటమైసమ్మ తల్లి జాతరలో ఆలయంలో హలాల్ నిషేధం అంటూ దేవదాయశాఖ బోర్డులు పెట్టటం కాదని ఆలయ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సీపీఐ(ఎం)జిల్లాకమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.ఆదివారం సింగరేణిలో విలేకరులతో మాట్లాడుతూ కోటమైసమ్మ ఆలయంకు అన్ని మతాల వారు వచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారని తెలిపారు.అమ్మవారికి నైవేధ్యంగా కేవలం పాలపొంగలి,పులిహోర, దద్ధోజనం,పండ్లు,కొబ్బరికాయలు సమర్పిస్తారన్నారు.మానవులు తమ సంతృప్తి కొరకు జంతు బలి చేస్తుంటారని దానికి రకాల పద్దతులు అచారిస్తారన్నారు.కొందరు హలాల్, ముర్దాల్ పద్దతి వాడతారన్నారు.భక్తుల పూజా విధానంలో ఎవరి జోక్యం వద్దన్నారు.ఆలయం వద్ద జంతు బలులు నిషేధం అని చెప్పాల్సిన దేవదాయశాఖ ఒక వర్గానికి చెందిన నియమంపై నిషేదం అంటూ బోర్డులు పెట్టటం ఎవరి మెప్పుకోసమని ప్రశ్నించారు.ఆలయ అభివృద్ధిపై అధికారులు దృష్టి పెట్టాలని, వసతులు లేక భక్తులు అవస్థలు పడుతున్నారని వాటిపై దృష్టి సారించాలి తప్ప లేనిపోని వివాదాలు సృష్టించవద్దని సూచించారు.ఆలయ భూములపై ఈ ప్రాంత వాసులు అనేక అనుమానాలు ఉన్నాయన్నారు.ఆలయ భూమి ఎంత, ఆలయానికి వస్తున్న ఆదాయం ఎంత, ఆలయ నిర్వాహణ చేయాల్సింది ఎవరు, చేస్తుంది ఎవరు అనేది దేవదాయ శాఖ అధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.కోటమైసమ్మ తల్లి జాతర సందర్భంగా రూ.లక్షలు ఆదాయం వస్తున్నా దానికి అ నుగుణంగా మరగుదొడ్లు,నీరు,నీడ సౌకర్యాలు లేక భక్తులు అవస్థలు అధికారులకు కనపడుతున్నా పట్టిం పు లేకుండా పోయిందన్నారు.శ్రీ కోటమైసమ్మ తల్లి ఆలయ భూములు, ఆదాయం, అభివృద్ధిపై దేవదాయశఖ ఉన్నతాధికారులు దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.అధికారులు చేయాల్సి పనులు చేయకుండా ప్రజల ను గందరగోళం,ఉద్రిక్తలు పెంచే పనులు చేస్తే సహించేది లేదన్నారు.

# ఈనెల 24న యాదవ వన సమారాధనను జయప్రదం చేయండి

**– కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర, జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



ఈనెల 24 ఆదివారం రోజున యాదవుల వన సమారాధన కార్యక్రమం ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఖమ్మం చెరుకూరి గార్డెన్స్ లో జరుగుతుందని, ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రతి యాదవ కుటుంబం పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ శ్రీనివాస్ యాదవ్ , గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ , జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య , జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపు నిచ్చారు.ఆదివారం రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా రాష్ట్ర నాయకులు యాదవ వనభో జనాల కరపత్రాలు ఆవిష్కరణ చేశారు . ఈ సందర్భంగా సమావేశం లో వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీకమాసం లో జరుపుకుంటున్న విదంగా ఈ సంవత్సరం కూడా యాదవ వన సమారాధన కార్యక్రమం ఈ నెల 24 , ఆదివారం నాడు జరుగుతుందని , యుగయుగాల నుండి వనభోజనాల కార్యక్రమం యాదవుల చేత ప్రారంభించబడిందని , ఆనవాయితీగా ప్రతి సంవత్సరంలాగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా , ఎంతమంది అడ్డంకులు ఎదురైనా ఈ కార్యక్రమం సజావుగా సాగుతుందని , రాజకీయాల కతీతంగా ప్రాంతాలకతీతంగా ప్రతి యాదవులు తమ కుటుంబాలతో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ముఖ్యఅతిధులుగా రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కురుమ , జాతీయ కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్ , రమేష్ యాదవ్ , లోకేష్ యాదవ్ వాగదాని పుల్లారావు యాదవ్ , చిన్నం మల్లేష్ కురుమ , పగడాల మధుతదితరులు పాల్గొంటారని తెలిపారు . ఈ సమావేశంలో లోడిగ వెంకన్న , చేతుల నాగేశ్వరరావు , దుబాకుల వెంకటేశ్వర్లు , దుబాకుల శ్రీనివాస్ , బమ్మిడి శ్రీనివాస్ , బండారు ప్రభాకర్ , కన్నబోయిన రవి , బొంతల అశోక్ , మెండెం వెంకటేశ్వర్లు , నన్నే పోయిన పద్మ , బొల్లి కొండలు , తెల్లబోయిన రమణ , కాసు వెంకటేశ్వర్లు , కనకబండి విజయలక్ష్మి , బాతులు సుధాకర్ , జోనబోయిన పాపయ్య , తోడేటి లింగరాజు , మెండెం శ్రీనివాస్ , పగడాల మధు , మారుతి ఎట్టయ్య , బట్టు కోటేశ్వరరావు , పొదిలి సతీష్ , సత్తి వెంకన్న , మారుతి వెంకటేశ్వర్లు తొడేటి లింగరా జు, గట్టగాని చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు .

# వంద సంవత్సరాల చరిత్ర సిపిఐ పార్టీ ది

**– సిపిఐ పార్టీ పోరాట చరిత్ర అజరామరం**

**– సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





భారత కమ్యూనిస్టు పార్టీ పోరాట చరిత్ర అజరామరమని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లింగగూడెం గట్టు గూడెం గ్రామాల్లో సిపిఐ శతజయంతి సందర్భంగా పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పోటు ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో పురాతన పార్టీ సిపిఐ అని డిసెంబర్ 25 నాటికి 100వ సంవత్సరంలో అడుగు పెట్టనుందని తెలిపారు. ఇంత చరిత్ర కలిగిన పార్టీ దేశంలో మరొకటి లేదని అన్నారు. లౌకిక ప్రజాతంత్ర ఉద్యమాలకు సిపిఐ బీజం వేసిందని, దేశంలో సెక్యులర్ వామపక్ష ఐక్యత కోసం దేశవ్యాపిత పార్టీలను ఏకం చేసి దేశ ప్రజానీకానికి ఎనలేని మేలు చేకూర్చిందని పేర్కొన్నారు. పార్టీ శతజయంతి ఉత్సవాలను 2025 సంవత్సరం మొత్తం దేశవ్యాప్తంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగు నరసింహారావు, సిపిఐ మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఇటికాల రామకృష్ణ, పెనుబల్లి సొసైటీ డైరెక్టర్ పద్దం జోగయ్య, పద్దం పుల్లయ్య, వట్టం శ్రీను, శివ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
సోమవారం 18 నవంబర్ 2024

# రాజకీయ జన్మనిచ్చిన సత్తుపల్లిని మరువను - మంత్రి తుమ్మల

-నా తుది శ్వాస వరకు సత్తుపల్లి అభివృద్ధికి భద్దుడను

- పరిస్థితికి తగ్గట్టుగా తన ప్రగతి కొనసాగుతుంది

- వన సమారాధనలో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరావు





పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...

రాజకీయ జన్మనిచ్చిన సత్తుపల్లి నియోజకవర్గాన్ని తాను మరువనని జిల్లాలో, రాష్ట్రంలో, ఏ నియోజకవర్గంలో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సత్తుపల్లి నియోజకవర్గానికే మొదటి ప్రాధాన్యత అని తన శ్వాస వరకు సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి కి తాను బద్ధుడనై ఉంటానని సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారిస్తానని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. పెనుబల్లి మండలం కారాయి గూడెంలో ఏర్పాటుచేసిన కాకతీయ కమ్మ కార్తీక మాస వన సమారాధనకు మంత్రి తుమ్మల హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.... పరిస్థితికి అనుగుణంగా తన పద్ధతి, ఆలోచన, కార్యాచరణ, నడవడిక, ప్రగతి కొనసాగుతుందని ఆయన అన్నారు. కమ్మ జాతి కీర్తి ప్రతిష్టను ఇనుమడింప చేయాలని కమ్మవాడు అంటే అందరివాడు అనే కీర్తిని, ప్రతిష్టని పొందాలని అన్నారు. పూర్వీకులు ఇచ్చిన చరిత్రను దృష్టిలో పెట్టుకోవాలని అన్నారు. గతం తెలియకుండా భవిష్యత్తుని నిర్దేశించలేమని కమ్మ జాతి చరిత్రను రాబోవు తరాలకు తెలియ చెప్పాలని సూచించారు. కమ్మ జాతి మొత్తం కలిసిమెలిసి ఉండాలని సమాజం మొత్తం కమ్మ జాతని ఆదరించే విధంగా బ్రతకడమే కమ్మ జాతికి ఉన్న లక్షణమని దివంగత నాయకుడు ఎన్టీఆర్ బాటలో నడవాలని కోరారు. ఈ సందర్భంగా కాకతీయ కమ్మ సామాజిక వర్గ వన సమారాధ నిర్వాహకులను అభినందించారు.

# సత్తుపల్లిలో సింగరేణి జి.ఎం కార్యాలయం ప్రారంభించాలి

## -ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చిన ఐ.ఎన్.టి.యు.సి నాయకులు

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

స్థానిక సత్తుపల్లి పట్టణంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు సత్తుపల్లి సింగరేణి జి.ఎం కార్యాలయం ప్రారంభించుటకు కృషి చేయాలని బ్రాంచ్ నాయకులు భట్టి విక్రమార్క , తీగల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ మట్ట రాఘమయి దయ ానంద్ సత్తుపల్లి శాసన సభ్యురాలుకు వినతి పత్రం ను ఐ.ఎన్.ట ి.యు.సి నాయకులు అందజేసి సత్తుపల్లి ఉద్యోగుల పలు సమస్యల గురించి ఎమ్మెల్యేకు తెలియజేశారు. సింగరేణి యాజమాన్యం సత్తుపల్లిలో జనరల్ మేనేజర్ కార్యాలయం నిర్మాణ పనులు చేపట్టి మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇంకా పూర్తి కాలేదు అని సత్తుపల్లిలో విధులు నిర్వహించే ఉద్యోగుల ప్రతి చిన్న సమస్యకి సుమారు 80 కిలోమీటర్ల ప్రయాణించి కొత్తగూడెం జి.ఎం కార్యాలయానికి వెళ్లాల్సి వస్తుందని తెలియజేశారు. సత్తుపల్లి నుండి సుమారు 14 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి , రవాణా జరుగుతున్నప్పటికీ ఉద్యోగుల సంక్షేమం , మౌలిక సదుపాయాల లేక ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని తెలియ ుజేశారు. సత్తుపల్లిలో పి.వి.ఎన్ కాలనీ సుమారు మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ముఖ్యంగా కమ్యూనిటీ హాల్ , ఓపెన్ జిమ్ , కింగ్ ట్రాక్ , సెక్యూరిటీ చెక్ పోస్ట్ ఇతర మౌలిక వసతులు కల్పించకపోవడంతో ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు అని తెలియజేశారు. సత్తుపల్లి సింగరేణి ప్రభావిత ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని , ఉద్యోగులు మరియు సింగరేణి ప్రభావిత ప్రాంత ప్రజల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి అన్ని వసతులతో కూడిన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం ఏర్పాటు



చేస్తుందని తెలియజేశారు. సత్తుపల్లిలో జనరల్ మేనేజర్ కార్యాలయం ప్రారంభిస్తే పై సమస్యలన్నీ పరిష్కరించబడతాయని తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే రాగమై దయానంద్ స్పందించి సింగరేణి సివిల్ విభాగము జనరల్ మేనేజర్ కార్పొరేట్ సూర్యనారాయణ తో సత్తుపల్లి జి.ఎం కార్యాలయం గురించి మాట్లాడడం జరిగింది వారు రెండు నెలల్లో జి.ఎం కార్యాలయం నిర్మాణం పూర్తి చేసి ప్రారంభిస్తామన్నారని తెలియజేశారు. సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ తో మాట్లాడి సాధ్యమైనంత తొందరగా సత్తుపల్లి జనరల్ మేనేజర్ కార్యాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామారావు ఫిట్ సెక్రటరీ జె.వి.ఆర్.ఓ.సి , బాలాజీ ఫిట్ సెక్రటరీ కిష్టారం ఓసి , పోగుల నాగేశ్వరరావు ఫిట్ సెక్రటరీ జె.వి.ఆర్.సి.హెచ్.పి , కోటి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ జె.వి.ఆర్.ఓ.సి , నాయకులు కిషన్ రావు , గాలి వెంకటేశ్వర్లు , రామచందర్ , నరేందర్, కుమార్ రషీద్ ,చెరుకు రాజు ఇతర ముఖ్య నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యాలయంలో ఉచిత హెూమియో వైద్య శిబిరం

ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:




మండల కేంద్రంలోని గల గురుకుల విద్యాలయంలో అపోలో హెూమియో, ఐ ఐ హెచ్ పి,పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఆదివారం ఉచిత హెూమియో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో ఎస్ బి ఎల్ హెూమియో మెడికల్ కంపెనీ& అపోలో హెూమియో రోటరీ నగర్ వారి సహకారంతో సుమారు లక్ష రూపాయల విలువైన మందులను విద్యార్థులకు అందజేశారు. సుమారు 600 మంది విద్యార్థులను పరీక్షించారు.ఆకలి, ఎదుగుదల, శ్వాసకోశ, చర్మ, జీర్ణకోశ వ్యాధులు, ఆహార లోపాలు, కిడ్నీ వ్యాధులను పరీక్షించి విద్యార్థులను హెూమియో మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ప్రముఖ హెూమియో వైద్యులు, ఎస్ వి స్వామి, మారే బాబు,రామచంద్ర డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బత్తుల కృష్ణయ్య, డ్యాన్స్ మాస్టర్ వెంకట్, ఎస్ బి ఎల్ కంపెనీ రిప్రెజెంట్లు ఇందువదన్ రెడ్డి, రమేష్, పూర్వ విద్యార్థులు అనిల్, కుటుంబరావు, శివకుమార్, ఉపాధ్యాయులు రవికుమార్ స్టాఫ్ నర్స్ శారా స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మడుపల్లి భాస్కర్ గౌడ్.....

చింతకాని సూర్య మేజర్ న్యూస్:-



చింతకాని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నాగు బండి వెంకటనారాయణ సోదరుడు నాగుబండి భాస్కర రావు మంగతాయారు కూతురు లక్ష్మీ ప్రసన్న ,భరత్ ల వివాహానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖమ్మం జిల్లా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బసవాపురం మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు నాగుబండి వెంకటనారా యణ తదితరులు పాల్గొన్నారు

# నూతన దంపతులు ఆశీర్వదించిన నాయకులు..

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి నవంబర్ 17) మండలంలోని ఖమ్మంలో అమ్మ ఫంక్షన్ హాల్లో చీమలపాడు కింద లైన్ ఇన్స్పెక్టర్ మధు పద్మ ఏకైక పుత్రిక శ్రీ భాను ప్రదీప్ వివాహ వేడుకల్లో పాల్గొన నిండు నూరేళ్లు చల్లగుండాలని ఆశీర్వదించారు. వధు వరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎర్రబోడు మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ పాకాల పాటి చంద్రయ్య కల్తి రాంప్రసాద్ పెనుక శ్రీను రాంబాబు నవీన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

కల్లూరు సూర్య న్యూస్(నవంబర్17):



కల్లూరు పట్టణంలో సంతాన వేణుగోపాల స్వామి దేవాలయం నందు కాటేపల్లి రజనీకాంత్ స్వామి, పోట్రు కిరణ్ స్వామిల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసం పూడి. మహేష్ స్వామి, కల్లూరు తల్లాడ మండల బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం పైకి దూసుకెళ్లిన టిప్పర్

## -దంపతులకు గాయాలు.

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...



పెనుబల్లి మండలంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలయ్యాయి. వియ్యం బంజర్ రింగ్ సెంటర్లో ద్విచక్ర వాహనంపైకి టిప్పర్ దూసుకెళ్లింది. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న దంపతులకు తీవ్ర గాయాల య్యాయి. సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన పాకలపాటి లక్ష్మీనారాయణ భార్య నాగలక్ష్మి యాదాద్రి నరసింహ స్వామిని దర్శించుకుని తిరిగి సత్తుపల్లి వెళుతుండగా కొత్తగూడెం రోడ్డు వైపు నుండి తిరువూరు వైపు వెళుతున్న గ్రీన్ ఫీల్డ్ హైవేకి మట్టి తరలిస్తున్న భారీ టిప్పర్ ఢీ కొట్టింది. ఈ ఘటనలో పాకలపాటి లక్ష్మీనారాయణకు స్వల్ప గాయాలు అవగా భార్య నాగలక్ష్మి కి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు హుటాహుటిన పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. లారీ ఢీకొట్టడంతో ద్విచక్ర వాహన ముందు భాగం ధ్వంసం అయింది. ఘటన స్థలికి వియ్యం బంజర పోలీసులు చేరుకొని టిప్పర్ను పోలీస్ స్టేషన్ తరలించి విచారణ చేపట్టారు.

# రేషన్ బియ్యం అక్రమ దందాను నివారించడం ఎలా ?

-గ్రామాలలో రేషన్ బియ్యం దుకాణాలను పంచాయతీలకు అనుసంధానం చేయాలి

-గ్రామపంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయాలి

-రేషన్ దుకాణాలను గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఏర్పాటు చేయాలి, -గ్రామపంచాయతీలు లేని గ్రామాలలో ప్రాథమిక పాఠశాలకు అనుసంధానం చేయాలి

-రేషన్ దుకాణాల వద్ద నిరంతరం సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండాలి

-ప్రతి రేషన్ డీలర్ సహకారంతోటే రేషన్ బియ్యం పక్కదారి

-ఈ విధంగా మార్పులు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని బహుజన్ సమాజ్ వాద్ పార్టీ పాలేరు అసెంబ్లీ కార్యదర్శి. కొమ్ము పూలే

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



తిరుమలాయపాలెం మండలంలో యదేచ్ఛగా నడుస్తున్న రేషన్ బియ్యం అక్రమ దందాను అరికట్టాలని. బహుజన్ సమాజ్ వాద్ పార్టీ పాలేరుఅసెంబ్లీ ప్రధాన కార్యదర్శి . కొమ్ము పూలే, డిమాండ్ చేశారు మండలంలోని అన్ని గ్రామాల్లో చిరు వ్యాపారులు బియ్యం కొంటామని యదేచిగా తిరుగుతూ రేషన్ బియ్యం సేకరించి, బడా వ్యాపారాలు పంపుతున్నారు ఈ బియ్యాన్ని బడా వ్యాపారి రైస్ మిల్లులకు తరలిస్తూ అక్రమంగా దోచుకుంటున్నారని వీరిపై పై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రైస్ మిల్లర్లు తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా మలుచుకుంటున్నారని, దీనిపైన పౌరసరఫరాల శాఖ అధికారులు పరిరక్షణ కొరవడిందని అన్నారు గత ప్రభుత్వంలో విచ్చలవిడిగా ప్రారంభమైన అక్రమ రేషన్ బియ్యం ఉండా నేటికీ కొనసాగుతుందని కొత్త ప్రభుత్వం వచ్చాక అయినా కఠిన చర్యలు తీసుకొని, అక్రమ రేషన్ బియ్యం తందాను కొనసాగిస్తున్న వారిపై, పిడి ఆక్టివ్ పెట్టి జైల్లో పెట్టాలని,డిమాండ్ చేశారు. టాస్క్ ఫోర్స్ అధికారులు పోలీసు యంత్రాంగం జిల్లా కలెక్టర్ స్పందించి. అక్రమరేషన్ బిర్యాని అరికట్టాలి అన్నారు పలుమార్లు రేషన్ బియ్యం దందాలు పట్టుబడిన వ్యాపారులు మళ్ళీ అదే వ్యాపారాన్ని యదేచ్ఛగా కొనసాగిస్తు న్నారంటే దీని వెనక అంతర్యం ఏమిటని ప్రశ్ని ంచారు అధికారులు వ్యాపారులు కుమ్మక్కై వాటాలు తీసుకుంటున్నారా ? అని అనుమానం ప్రజల్లో కలుగుతుందన్నారు. రేషన్ బియ్యాన్ని అక్రమ వ్యాపారంగా మారుస్తున్న బడ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అక్రమ రేషన్ బియ్యం దందాను అరికట్టాలని కోరారు. ఇలా చేస్తే నైనా రేషన్ బియ్యం కాపాడవచ్చు గ్రామాలలో రేషన్ దుకాణాలను పంచా యతీలకు అనుసంధానం చేయాలి, గ్రామపంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయాలి, రేషన్ దుకాణాలను గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ఏర్పాటు చేయాలి, గ్రామపం చాయతీలు లేని గ్రామాలలో ప్రాథమిక పాఠశాలకు అనుసంధానం చేయాలి, రేషన్ దుకాణాల వద్ద నిరంతరం సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండాలి. ఈ విధంగా మార్పులు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని బహుజన్ సమాజ్ వాద్ పార్టీ పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి. కొమ్ము పూలే. డిమాండ్ చేశారు.

# అయ్యప్ప భక్తుల వనసమారాధన

## -పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ హాజరు





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో అయ్యప్ప భక్తుల వనసమారాధన కార్యక్రమం ను ఆదివారం నిర్వహించారు.మామిడి తోటలో అయ్యప్ప సేవా సంఘం గురుస్వామి దేవరశెట్టి వెంకటేశ్వర్లు (డీవీఎల్) ఆధ్వర్యంలో కార్యక్రమంను నిర్వహించారు.భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు.ఆటా, పాటలతో సందడి చేశారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు.పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ను అయ్యప్ప భక్తులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు,సొసైటీ చైర్మన్ కోటి సైదారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అనగాని నరసింహారావు, మరికంటి రేణుబాబు, కమదన ప్రవీణ్,గొలుసు రవి.వెన్నబోయిన శ్రీనివాసరావు, అయ్యప్ప మాలదారణ భక్తులు చిదుముల జాన్రెడి.యం. నరేష్,కొంద కనకప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసంకల్ప పాదయాత్ర రూట్ మ్యాప్ ఖరారు

## -టి.ఆర్.ఎస్ ( డి ) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



తెలంగాణ మేధావుల సూచన మేరకు ప్రజా సంకల్ప పాదయాత్ర రూట్ మ్యాప్ ఖరారు అయిందని,తెలంగాణ మేధావులు, నిపుణులు సూచించిన ప్రకారం జనవరి 17న ప్రజాసంకల్ప పాదయాత్ర ప్రారంభమై ఆగస్టు 17వ తేదీన ముగుస్తుందని టి.ఆర్.ఎస్ (డి) వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా సంకల్ప పాదయాత్ర జనవరి 17వ తేదీన భద్రాచలం రామాలయంలో పూజల అనం తరం భద్రాచలం నుండి ప్రారంభమై హైదరాబాద్ చిలుకూరి బాలాజీ టెంపుల్ తో ముగుస్తుంద న్నారు.ప్రజా సంకల్ప పాదయాత్ర తెలంగాణ ప్రజల ఆశయాల కోసం, ఆశల కోసం, ఆకాంక్షల కోసం ఏర్పడిందని,ప్రజా సంకల్ప పాదయాత్రలో నిరుద్యో గుల బాధలు రైతుల కష్టనష్టాలు, కార్మికుల కష్టాలు. కర్షకుల ఉద్యమకారుల కష్టాలు అవ్వ తాతల బాధలు ,అక్క చెల్లెళ్ల బాధలు వింటామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిని ఎండగడ తామన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో జరిగిన అవినీతిని ఎండగడతా మని, దళిత బంధు హామీలు ఏమైనవో ఎండగడతమన్నారు. సబ్బండ వర్గాల ప్రజలకు ఎస్సీ, ఎస్టి, బిసి, మైనారిటీ, అగ్రవర్ణ పేదలకు జరిగిన అన్యాయంపై, తెలంగాణ విధ్వంసానికి గురైన విధానంపై ప్రజా సంకల్ప పాదయాత్ర కొనసాగుతుందని తెలియజేశారు.తెలంగాణ కోసం అమరులైన 1300 కుటుంబాలను ప్రజాసంకల్ప పాదయాత్రలో కలుస్తామని, భవిష్యత్తులో వారికి జరగాల్సిన న్యాయంపై పోరాడుతామన్నారు. తెలంగాణ ఉద్యమకారులతోపాటు, అమరులైన 1300 మంది విద్యార్థుల కుటుంబాలను కలిసే విధంగా, వారిని పరామర్శించే విధంగా తెలంగాణ రక్షణ సమితి ప్రజాసంకల్ప పాదయాత్ర ఉండబోతుందని తెలియజేశారు.

# చిన్నారిని ఆశీర్వదించిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:**



మండల కేంద్రమైన ఏన్కూరు కమ్మవారి కల్యాణ మండపంలో బారసాల కార్యక్రమానికి ఆదివారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఏన్కూరు గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకులు మేడ ధర్మారావు, స్వర్ణలత ల మనవడు వనితశ్రీ, శ్రీ హర్షల కుమారుడి బారసాల కార్యక్రమానికి హాజరై చిన్నారి అవ్యాన్ ఆర్య ను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు వేముల కృష్ణ ప్రసాద్, సీనియర్ నాయకులు గుత్త వెంకటేశ్వరరావు,మండల కాంగ్రెస్ మహిళానాయకురాలు కొప్పుల ప్రభావతి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు లచ్చిరాం నాయక్, వాసిరెడ్డి నాగేశ్వరరావు, తాళ్లూరి నవీన్, బానోతు రామారావు, నల్లమల్ల శివకుమార్, తాళ్లూరి నరసింహారావు,కట్టా సత్యనారాయణ, సాయి రోహిత్, పంతగాని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

## -జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు వేణు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని రాయగూడెం గ్రామంలో బోయిన బలరాం – సత్యవతి ముద్దుల కుమారుడు మహేశ్వరరావు – గాయత్రి వివాహానికి హాజరైన జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించాడు.నూతన వధూవరులను దేవుడు చల్లగా చూడాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల బిసి సంఘం నాయకుడు బోయిన రేణుకా రావు,నంబూరి నరేష్,తీగ శ్రీను,దేగల వేణు, తోట.రాం బ్రహ్మం,నాగబ్రహ్మం,బోయిన రవితేజ,మధు, ఉపేందర్ వీరబ్రహ్మం, గోపాల్,సాయి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సి పి యం గ్రామ శాఖ సమావేశం

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 17 :**



మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామంల్లో సి పి యం పార్టీ గ్రామ శాఖ సమావేశాన్ని ఆది వారం వెంకటాపురం గ్రామంలో గల పుల్లయ్య, భవన్లో జరిగింది, సి పి యం గ్రామ శాఖ అధ్యక్షులు రేసు నాగేశ్వరరావు, సోంభత్తిని కృష్ణ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించడం జరిగింది .అందులో బాగంగా పార్టీ మండల కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పాలన పై మండి పడ్డారు. నిత్యవసరాల ధరలు రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యాన్ని సకాలంలో కొనాలని పత్తికి మార్కెట్ దర ప్రకారం కొనాలని పెన్షన్లు ఇందిరమ్మ ఇల్లు అర్హులందరికీ ఇవ్వాలని 6 గ్యారంటీలు వెంటనే అమలు చేయాలని సమావేశం తీర్మానం చేయడమైనది ఈ కార్యక్రమంలో చింతలపూడి పురుషోత్తం, ముదిగొండ్ల అంజయ్య, పారా ప్రకాశం, నాయుడు చంద్రరావు, మోదుగు వెంకయ్య, రాజులపాటి రాజారాములు, పారా ప్రకాశం , నాయుడు నాగార్జున సి పి యం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 18 నవంబర్ 2024

## కల్లూరు లో జరిగిన అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 17 :** పట్టణం లోని శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవాలయం సన్నిధి యందు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రధాన అనుచరులు పోట్రు కిరణ్ స్వామి, కాటేపల్లి రజినీకాంత్ స్వామి తదితరులు ఇరుముడి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అయ్యప్ప స్వాముల ఇరుముడి యాత్ర శుభప్రదంగా జరగాలని కాంక్షించారు . ఈ సందర్భంగా ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో సండ్ర పాల్గొన్నారు.కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ స్వామి, ప్రతాప్ ల్యాబ్ అధినేత పెడకంటి రామకృష్ణ ,అయ్యప్ప స్వామి మాల దారులు మోటమర్రి వేణు స్వామి , సిటీ కేబుల్ సాగర్ స్వామి , గౌరవరపు కిషోర్ స్వామి , డి. సురేష్ స్వామి తదితరులుకల్లూరు, తల్లాడ మండల నాయకులు రెడ్డేం వీరమోహన్ రెడ్డి , మాజీ జెడ్పీటీసీ సభ్యులు మేకల కృష్ణ , మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి, నాయకులు రాచమళ్ళ నాగేశ్వర రావు, కొరకొప్పు ప్రసాద్ , భానోత్ కృష్ణ, మాజీ ఏయంసీ డైరెక్టర్ కట్టా అర్లప్ప , సోషల్ మీడియా ప్రతినిధి సీహెచ్ . కిరణ్ , మేజర్ గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు దార్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా క్రీడలో రైతులను బలి పశువులు చేసే కుట్ర

**- వీరనారీమణుల ఆశయ సాధన సమితి అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి,షేక్ నజీమా**



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):** ఫార్మా పరిశ్రమ ఏర్పాటు విషయంలో అధికార పార్టీ కాంగ్రెస్ ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ అధికారంలో ఉండగా ప్రతిపక్షం లో ఉండగా మాటలు మార్చడం గమనిస్తే ఫార్మర్ క్రీడలో రైతులను బలి పశువులకు చేసే కుట్ర కనిపిస్తోందని వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , జిల్లా గౌరవ అధ్యక్షురాలు షేక్ నజీమా ఆరోపించారు . దాడీ జరిగిందనే నేపథ్యంలో కేసు నమోదు చేయడం, వేధింపులకు గురి చేయడం పోలీసులకు తగదని విమర్శించారు. టిఆర్ఎస్ అధికారంలో ఉండగా ప్రజాస్వామ్య విధానాలను విరుద్ధంగా పాలన సాగిస్తుందని, నియంతృత్వం పోకడలతో ఏక పక్షం గా నిర్ణయాలను తీసుకుంటుందని ఆరోపించిన కాంగ్రెస్ పార్టీ నేడు అదే విధానాలను అదే నియంతృత్వ పోకడలతో పాలన సాగిస్తుందని లగిచర్ల ఉదంతం స్పష్టం చేస్తుందని ఆరోపించారు. లగి చర్ల లో ఫార్మా పరిశ్రమల ఏర్పాటు అంశం ను రైతుల ఏక అభిప్రాయంతోనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు .

## నూతన వధువువరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం టౌన్ న్యూస్**

బస్వాపురం గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా రాములుదిమంగమ్మ కుమార్తె లక్ష్మితిరుపతమ్మ-నాగరాజుల వివాహానికి హాజరై వదువువారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వై.చిరంజీవి మరియు కాంగ్రెస్ పార్టీ యువనాయకులు నాయకులు ఉపేందర్, చల్లా.వెంకటేశ్వర్లు, మద్దినేని.గోపయ్య ,యలమందల.శ్రీనివాస్ కుంచపు.నాగరాజు, బీరెల్లి.అనిల్,చల్లా.సాయి, తదితరులు పాల్గొన్నారు

# మధిరలో ప్రత్యక్షమైన అఘోరి

**-ఓ ప్రైవేట్ హాస్పిటల్ ప్రారంభ పూజా కార్యక్రమానికి హాజరైన అఘోరి.**

**-ఆస్పత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని..**

**- అఘోరి ఆశీర్వాదం తీసుకున్న మల్లు నందిని విక్రమార్క**







**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

సనాతన ధర్మాన్ని కాపాడటంలో భాగంగా రాష్ట్రంలో ఇప్పటికే పలు శైవ క్షేత్రాలను దర్శించుకుంటున్న అఘోరి ఆదివారం మధిరలో ఓ ప్రైవేటు ఆసుపత్రి ప్రారంభోత్సవకార్యక్రమంలో ప్రత్యక్షమయింది. ఆ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని అఘోరి కాళ్లకు మ్రొక్కి ఆశీర్వాదం తీసుకున్నారు.ఇక అంతకు ముందు.. నాగసాధు మహిళా అఘోరి చేసిన కీలక వ్యాఖ్యలు గురించి తెలిసిందే. ఈ సందర్భంగా అఘోరి మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని కాపాడటంలో భాగంగా రాష్ట్రంలో శైవక్షేత్రాలను దర్శించుకుంటున్నట్లు, అలానే తణుకులో శ్రీశ్రీశ్రీ రాజేష్ నాద్జీ (ఉజ్జయిని)ని అఘోరి స్వయంగా కలసి ఆయన ఆశీస్సులు తీసుకున్నానని పేర్కొన్నారు, తన పోరాటానికి ఆయన కూడా మద్దతు తెలియజేసినట్లు నాగసాధు మహిళా అఘోరి తెలిపారు.

# ఖమ్మంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర5వ మహాసభలు

**- ఫిబ్రవరిలో నిర్వహించడానికి నిర్ణయం,- ఆహ్వాన సంఘం ఏర్పాటు**

**- దేశ విద్యారంగాన్ని కాపాడేందుకు ఎస్ఎఫ్ఐ సమరశీల పోరాటాలు నిర్వహించింది.**

**- ప్రభుత్వ విద్యారంగంలో సమస్యలు పరిష్కారం అవుతున్నాయంటే ఎస్ఎఫ్ఐ పోరాటాలే.**

**- నూతన విద్యావిధానం కు వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడాలి.**

**- దేశంలో నాణ్యమైన, నిజాయితీతో కూడిన నేతలు విద్యార్థి ఉద్యమాలు నుంచే రావాలి.**

**- ఆహ్వాన సంఘం ఏర్పాటు సమావేశంలో పలువురు వక్తలు**

**- 22 యేండ్లు తర్వాత ఖమ్మంలో జరుగుతున్న మహాసభల జయప్రదానికై పిలుపు.**





**ఖమ్మం (సూర్య బ్యూరో):** భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర5వ మహాసభలు ఖమ్మంలో ఫిబ్రవరిలో నిర్వహించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని మహాసభల జయప్రదానికై సహకరించాలని పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు.స్థానిక ఖమ్మం డిపిఆర్సీ భవన్లో జిల్లా అధ్యక్షుడు పి.సుధాకర్ అధ్యక్షత వహించిన ఆహ్వాన సంఘం ఏర్పాటు సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు మాట్లడుతూ 22 యేండ్లు తర్వాత ఖమ్మం జిల్లాలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామని ఈ జిల్లా విద్యార్థి ఉద్యమాలను అక్కున చేర్చుకుందని నేడు దేశంలో, రాష్ట్రంలో ఉన్న సమస్యలలో విద్య, ఉద్యోగం అనేది సవాళ్ళతో కూడుకొన్నది అన్నారు. రాష్ట్రంలో 1864పాఠశాలలో ఒక్క టీచర్ లేదని మూతపడుతున్నాయని 1లక్ష పైగా విద్యార్థులు చదువులకు దూరం అయ్యారని తెలిపారు. అందుకే రాష్ట్రంలో యూనివర్శిటీ విద్య నుండి పాఠశాల విద్య వరకు సమస్యలపై ఈ మహాసభ చర్చిస్తుందని తెలిపారు.ప్రముఖ విద్యా వేత్తలు ఐ.వి.రమణారావు, రవిమారుత్, కాంతారావు లు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా అనేక ప్రజాఉద్యమాల నెలవు అని 2002లో కూడా ఎస్ఎఫ్ఐ తన14వ రాష్ట్ర మహాసభలు ఇక్కడ నిర్వహించుకున్నదని గుర్తుచేశారు. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం అలాగే దేశంలో ఫాసిస్టు శక్తులను ,వారి ఆగడాలను అరికట్టేందుకు సెంట్రల్ యూనివ ర్శిటీలలో సైతం ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని తెలిపారు. ఈ మహాసభలు విజయవంతానికి తాము కూడా సహకరిస్తామని తెలిపారు.రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు మాట్లడుతూ ఈరోజు దేశం అనేక సమస్యలు ఏదుర్కోంటున్నదని విద్యారంగం కార్పోరేట్ వర్గాల చేతిలోకి వెళ్ళిందని మోదీ బడ్జెట్లో ప్రభుత్వ విద్యారంగాన్ని కుదేలు చేసేలా నిధులు కేటాయించలేదని ,నూతన విద్యావిధానం పేరుతో మతోన్మాద భావాలను విద్యలోకి తీసుకుని వస్తున్నారని విద్యార్థులు దీనికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపు ఇచ్చారు.ఐద్వా రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటీ సరళ మాట్లడుతూ దేశంలో యూనివర్శిటీల నుండి పాఠశాల వరకు మహిళలు, విద్యార్థినీలపై దాడులు జరుగుతున్నాయని చదువులలో అసమానతలు కూడా ఉన్నాయని. తెలిపారు. ఈ అంశాలపై మహాసభ చర్చించాలని కోరారు.రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి ఎం.సుబ్బారావు, యూటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జి.వి.నాగమల్లేశ్వరావు మాట్లడారు విద్యారంగంలో గత 55యేండ్లుగా ఛాంపియన్ లాగా పోరాడుతున్న సంఘం ఎస్ఎఫ్ఐ అని అనేక పోరాటాలు నడిపి అనేక త్యాగాలు చేసిందని, అనేక మంది నిర్బందాలు,జైలు జీవితాలు అనుభవించారని ఈ మహాసభలు జయప్రదానికై తమ వంతు సహకరిస్తామని తెలిపారు.ప్రభుత్వ గెజిటెడ్ లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కోప్పిశెట్టి సురేష్, విజయలక్ష్మి,ట్రస్మా నాయకులు నాయుడు వెంకటేశ్వరరావు మాట్లడారు. ఖమ్మంలో మహాసభలు జరగడం అభినందనీయం అని తెలిపారు.మహాసభల జయప్రదానికై ఏర్పడిన ఆహ్వాన సంఘాన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్ ప్రతిపాదించగా ఆమోదం తెలిపారు. అనంతరం ప్రవీణ్ కమిటీని ప్రకటించారు.ఈ ఆహ్వాన సంఘం ఏర్పాటు సమావేశంలో ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు భూక్యా వీరభద్రం, వై.విక్రమ్, మెరుగు సత్యనారాయణ,ఎర్ర శ్రీనివాసరావు, ఎం.ఎ.జబ్బార్, మడుపల్లి గోపాల్ రావు,బండారు రమేష్,ప్రశాంతి ,బత్తుల లెనిన్,కె.వి.నవీన్, వెల్లంపల్లి శ్రీనివాస్, సాధినేని రజనీ, చింతలరమేష్,తాళ్ళపల్లి కృష్ణ,సిహెచ్. కుటుంబరావు,యూటిఎఫ్ జిల్లా నాయకులు రంజాన్,ఉద్దండు సాహెబ్, అద్దంకి విప్లవ్, ఐద్వా జిల్లా అధ్యక్ష్య కార్యదర్శి, మెరుగు రమణా, బండిపద్మ,ఎస్.ఎఫ్.ఐ. జిల్లా నాయకులు బెజవాడ సాయికుమార్, ప్రేమ్ కుమార్, వెంకటలక్ష్మీ, రాజు, నితిన్, మనోజ్, వరుణ్, ఉమేష్, రాగిణీ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో ప్రశాంతంగా గ్రూప్ 3 పరీక్షలు







**పాల్వంచ రూరల్, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గ్రూప్ 3 పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. పట్టణం,మండలాల పరిధిలో 12 పరీక్ష కేంద్రాల్లో సుమారు 5వేల మంది అభ్యర్థులు పరీక్షలు రాశారు. ఉదయం 9:30 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాల్సి ఉండగా అనేకమంది సరైన సమయానికి పరీక్షా కేంద్రాలకు రాలేకపోయారు. దీంతో పరీక్షా కేంద్రాల వద్దనే అభ్యర్థులను నిలిపివేశారు. స్థానిక కేవిఎల్ఆర్ ప్రాంగణంలోని బాలికల డిగ్రీ బాలికల గురుకులం, నారాయణ పాఠశాల, కేవిఎల్ఆర్ జూనియర్ కళాశాల ప్రాంగణాల్లో కేంద్రాలకు అత్యధికంగా అభ్యర్థులు ఆలస్యంగా వచ్చారు. డివిఏ స్కూల్, రెజీనా స్కూల్, గిరిజన ఆశ్రమ పాఠశాల, కేవిఎల్ఆర్ ఫార్మసీ కళాశాల తదితర సెంటర్లకు కూడా అభ్యర్థులు ఆలస్యంగా రావడంతో వారికి పరీక్షా కేంద్రాల నిర్వాహకులు అనుమతి నిరాకరించారు. ఉదయం, మధ్యాహ్నం సెషన్స్ లో అభ్యర్థులు పరీక్షలు రాశారు. పరీక్షా కేంద్రంలోకి పురుష అభ్యర్థులకు సెల్ ఫోన్లు, బెల్టులు, బూట్లు, బంగారు వస్తువుల ను అనుమతించలేదు. మహిళా అభ్యర్థుల చెవి దిద్దులు, పట్టీలు తదితర వస్తువులను అనుమ తించలేదు. దీంతో అభ్యర్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద కనీసం వస్తువుల నిలువ ఉంచే అవకాశం లేకపో వడంతో చివరి నిమిషంలో వచ్చిన అభ్యర్థులు హైరానా పడ్డారు. ఎట్టకేలకు పరీక్షల ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ పరీక్షలను పర్యవేక్షించారు.

# పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు



**పాల్వంచ రూరల్,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో ఆదివారం సందర్భంగా అధికసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. కార్తీకమాసమును పురస్కరించుకొని దేవస్థానంలో గల శివలింగమునకు ఉదయం “మహన్యాస పూర్వక రుద్రాభిషేకం” దేవస్థాన వేదపండితులు, అర్చకులచే నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం, హారతి, మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీకమాసం నెలరోజుల పాటు స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, సాయంత్రం ఆకాశదీపోత్సవం, దీపారాధన నిర్వహించబడును. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి సిబ్బంది పర్యవేక్షించారు.

# పాత్రికేయులు గుండా సత్యనారాయణకు పితృవియోగం



**సీతారాములు పార్థివ దేహానికి వెంకటరెడ్డి నివాళి**

**సంతాపం తెలిపిన పాత్రికేయ మిత్రులు**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల పాత్రికేయులు గుండా సత్యనారాయణ తండ్రి గుండా సీతారాములు (94) ఆదివారం వృధాప్యంతో మృతి చెందారు. సీతారాములు మరణించిన సమాచారం తెలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, భద్రాద్రి జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ లేళ్ల వెంకటరెడ్డి సీతారాములు పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం సత్యనారాయణను పరామర్శించి ఓదార్చారు. సమాచారం తెలిసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు సీతారాములు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. సహచర పాత్రికేయ సోదరుడు గుండా సత్యనారాయణ కుటుంబ కుటుంబ పెద్దను కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళు లర్పించిన వారిలో వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు,ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, నర్వనేని పుల్లారావు,కొలిపాక వెంకటేశ్వర్లు,రామిశెట్టి నాగేశ్వరరావు, చావా వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# నూతన ఆలయాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు..**

**మాఘమాసంలో ప్రతిష్టకు ఏర్పాట్లు..**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ కంచు పెద్దమ్మ తల్లి, ముత్యాలమ్మ తల్లి, తొట్టిపంపు గ్రామంలోని పెద్దమ్మ తల్లి ఆలయాలను హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణ ధర్మకర్త, ఆలయాల అభివృద్ధి ప్రదాత మారగాని శ్రీనివాసరావు ఆదివారం సందర్శించారు. ఆలయాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని 2025 జనవరి మాసం లోపు పనులు పూర్తి చేయాలన్నారు. ఆలయాల ప్రతిష్ట కార్యక్రమం మాఘ మాసంలో ఏర్పాటుకు సంసిద్ధం కావాలని హరిహర ఫౌండేషన్ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హరిహర ఫౌండేషన్ సభ్యులు మాజీ ఎంపీటీసీ అయిలూరి కృష్ణారెడ్డి, చల్లా రమేష్, ఇనపనూరి రాంబాబు, భారత రాంబాబు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కమిషన్ విచారణలో ముస్లింలు పాల్గొనాలి

**మైనారిటీ జిల్లా అధ్య క్షులు ఎండీ యాకూబ్ పాషా**



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో వెనుకబాటుతనం యొక్క స్వభావం, ప్రభావాన్ని సమకాలీన, క్షుణ్ణమైన అనుభవ పూర్వక విచారణ నిర్వహించేందుకు ఈనెల 19వ తేదీన ఖమ్మం కలెక్టరేట్ లో జరగనున్న బీసీ కమీషన్ విచారణలో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల ముస్లిం మేధావులు, విద్యా వేత్తలు, సంఘాల ప్రతినిధులు పాల్గొనాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్య క్షులు ఎండీ. యాకూబ్ పాషా ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ కమీషన్ ముందు తమ అభిప్రాయాలను 6 సెట్లలో కమీషన్ వారు ఇచ్చిన ధృవీకరణ అఫిడవిట్ తో పాటు రూ 20ల నాన్ జ్యుడీషియల్ పేపర్ లో తెలుగు లేదా ఇంగ్లీష్ భాషలో జిల్లా మైనారిటీ సంక్షేమ కార్యాలయం ఖమ్మంలో మంగళవారం ఉదయం 10:00 నుంచి సాయంత్రం 4:00 లోపు సమర్పించాలన్నారు. ఇతర వివరాలకై 8520860785 నంబర్ కు సంప్రదించాలని అన్నారు.

# మండల కేంద్రంలో దడ పుట్టిస్తున్న వానర సైన్యం

**కోతుల భయంతో బయటకు రావాలంటే జంకుతున్న జనం**

**కోతుల దాడికి చిన్నపిల్లలు, మహిళలే బాధితులు**





**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)** మండల కేంద్రంలో వానర సైన్యలు దడ పుట్టిస్తున్నాయి. తెల్లారింది మొదలు గ్రామం లోని వీధుల్లో, నివాస పరిసరాల్లో కోతులు భయనక వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. మహిళలు ఇంటి పనుల్లో నిమగ్నమైన సమయంలో ఇళ్లలోకి వెళ్లి నానా రభస చేయడం, మహిళలు, చిన్నపిల్లలపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. ఇటీవల గ్రామంలో కోతుల బెడద మరింత తీవ్రంగా మారింది. కోతులు రోడ్లపై పొట్లాడుకుంటూ దారిన నడుచుకుంటూ వెళ్లే వారిపై దాడికి దిగడం చేస్తున్నాయి. పాఠశాల ల ప్రదేశాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రావిచెట్టు బజార్, రామాలయ వీధి ఇతర ప్రాంతాల్లో ఇళ్లలోకి ప్రవేశించి భయపెడుతున్నాయి. కోతుల బెండద ఎక్కువగా ఉండడంతో గ్రామ ప్రజలను చాలా ఇబ్బందులకు గురౌతున్నారు. ప్రధాన రోడ్లపైన హంగామా సృష్టిస్తు గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజల రాకపోకలను అడ్డుకుంటున్నాయి.ఒకానొక సమయంలో ఒంటరిగా బయటకు రావాలంటే ప్రజలు భయపడుతున్నారు. మండల అధికారులు ప్రజల ఇబ్బందులను పరిస్థితిని తెలుసుకుని కోతుల బెండద నుంచి విముక్తి కలిగించాలని కోరుకుంటున్నారు.

## బూర్గంపాడు రెవెన్యూ అధికారులపై దాడికి యత్నించడం హేయమైన చర్య

### టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు వెంకట పుల్లయ్య

**కొత్తగూడెం, సూర్య ( మేజర్‌న్యూస్) –** బూర్గంపాడు మండలంలోని సారపాక వద్ద అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని సమాచారం అందుకున్న డిప్యూటీ తాసిల్దార్ రామ్ నరేష్, ఆర్ఐ ముత్తయ్యలు సంఘటన స్థలానికి వెళ్లగా వారిపై దాడి చేసేందుకు దుండగులు ఎత్తిరించడం హేయమైన చర్యని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య ఒక ప్రకటనలో ఖండించారు. విధి నిర్వహణలో ఉన్న అధికారులు ఉద్యోగులపై కొన్ని దుష్ట శక్తులు దాడి చేసేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా 40 మంది దుష్టశక్తులు రెవెన్యూ ఉద్యోగులపై కర్రలతో దాడి చేసి హత్యాయత్నం చేయడం సరైంది కాదని విమర్శించారు. దీనికి సంబంధించిన వివరాలను డిప్యూటీ తాసిల్దార్ రామ్‌నరేష్ తనకు ఫోన్ చేయడంతో విషయం తెలిసిందన్నారు. సారపాక ప్రాంతంలో ఇసుక అక్రమరవాణా చేసే వ్యక్తులు రెవెన్యూ సిబ్బందిపై హత్య ప్రయత్నం చేయడం మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హత్యాయత్నానికి పాల్పడిన దుండగులపై పీడియాకు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అరుదైన వ్యాధితో బాలిక మృతి



**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** మండలపరిధిలోని ముత్యాలంపాడు క్రాస్రోడ్ పంచాయతీలో సికెల్ సెల్స్ వ్యాధితో బాలిక మృతిచెందిన సంఘటన జరిగింది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. టేకులపల్లి మండలంలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్ పంచాయతీకి చెందిన బోడ కోటేష్– దివ్యల కుమార్తె బోడ అనూష (16) గత సంవత్సరం నుంచి అనారోగ్యంతో వాధపడుతూ ఉంది. సంవత్సరం కాలం ట్రీట్ మెంట్ చెపించుకుంటూ ప్లెట్లెట్స్ తగ్గుతూ ఉన్నాయి. దీంతో అనేక హాస్పిటల్స్‌కు తిరిగిన మెరుగుపడకపోవడంతో ఆరోగ్యం క్షీణించి హైదరాబాద్ ఎంఎన్‌జె హాస్పిటల్ లకడికపూర్లో బోడ అనూష శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. దీంతో ముత్యాలంపాడు క్రాస్ రోడ్ పంచాయతీలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## నూతన కమిటీ సభ్యులను సన్మానించిన పిఎస్ఆర్ యూత్



**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని విద్యానగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన దిశ కమిటీ సభ్యులు అందెల ఆనంద్ రావు, వందనపు స్వప్న, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు సభ్యులు యరమల శ్రీనివాస్ రెడ్డి లను పిఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. కొత్తగా కమిటీ సభ్యులుగా ఎన్నికైనందుకు అభినందనలు తెలిపి వారిని శాలువాలతో సత్కరించారు.

## దొడ్డా ప్రసాద్‌ను పరామర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..



**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) –** ఇటీవల అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మండల పరిధిలోని శ్రీరాంపురం గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తుమ్మల ముఖ్య అనుచరుడు దొడ్డా ప్రసాద్ ను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఆదివారం ప్రసాద్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. పూర్తిగా కోరుకునే వరకు ఇంటిపట్టునే ఉండాలని సూచించారు.

# మాజీ యంఎల్ఏ మెచ్చా కారణంగా బీఆర్‌యస్‌కు నష్టం

### సమాచారం లేకుండానే సమావేశాలు పెడతారా?..

### మాజీ యంఎల్ఏ తాటి ఫైర్..



**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) –** అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఒంటెద్దు పోకడ కారణంగానే పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతోందని మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఈ నెల 16 న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు కొబ్బరి తోటలో జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆధ్వర్యంలో నిర్వహించిన బిఆర్ఎస్ సమావేశానికి సమాచారం ఇవ్వకుండా పార్టీ నియమ నిబంధనలను తుంగలో తొక్కారని నాయకులపై తాటి ఫైరయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం మందలపల్లిలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాచారం లేకుండా పార్టీ సమావేశం ఏర్పాటు చేసి సీనియర్ నాయకుడు అయినటువంటి ఆయనను అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర పార్టీ కానీ జిల్లా పార్టీ కానీ నన్ను వెలేసిందా.. అని ప్రశ్నించారు మీ ఇష్టానుసారంగా ప్రవర్తించటానికి ఇది మీ సొంత పార్టీ కాదని అన్నారు జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేస్తే ముఖ్య నాయకులకు సమాచారం ఇవ్వాలని, కనీస బాధ్యత జిల్లా అధ్యక్షుడు రేగాకు లేకపోవడం దురదృష్టకరమన్నారు. సమిష్టిగా పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సిన సమయంలో అర్థం లేని పనులు చేసి పార్టీ పరువు తీయొద్దని హితువు పలికారు కష్టాలలో ఉన్న కార్యకర్తలను గాలికి వదిలేసి కార్యకర్తల సమస్యలను పెడచెవిని పెడుతున్నారని తాటి ఆరోపించారు. కార్యకర్తలను కాపాడినప్పుడే పార్టీ నిలబడుతుందన్నారు. కొత్తగూడెంలో జరిగిన బహిరంగసభలో జిల్లా అధ్యక్షుడు రేగా నాలుగో తేదీన అశ్వరావుపేటలో పార్టీ సమావేశం ఉంటుందని చెప్పి గుట్టు చప్పుడు కాకుండా తోటలో సమావేశం పెట్టడంపై అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. మహా నాయకుడు మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ వద్ద రాజకీయ ఓనమాలు నేర్చుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి కేసీఆర్ లాంటి గొప్ప మేధావుల వద్ద పనిచేసిన చరిత్ర నాది అని రెండుసార్లు శాసనసభ్యుడిగా, ట్రైకార్ చైర్మన్‌గా తనను నమ్ముకున్న ప్రజలకు సేవలు అందించిన తత్వం తనదన్నారు. అంకంపాలెం నుండి మహిళా డిగ్రీ కాలేజ్ ఖమ్మం వెళితే దానిని తీసుకురావడానికి కనీస ప్రయత్నాలు చేయకుండా కాలయాపన చేసిన మీ గురించి ప్రజలకు తెలుసని ఎద్దేవా చేశారు. తాను శాసనసభ్యులుగా గెలుపొందిన తర్వాత నియోజకవర్గాన్ని ఎన్ని విధాలుగా అభివృద్ధి చేశానో ప్రజలను అడిగి తెలుసుకోవాలన్నారు. ఈ దిశలోనే మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావు ఒంటెద్దు పోకడ వలన ఇప్పటికే పార్టీకి తీవ్ర నష్టం వాటిలిందని, ఇప్పటికైనా తీరు మార్చుకొని పార్టీ పటిష్టతకు పనిచేయాలన్నారు.

## వలిపిరెడ్డి బక్కమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన మడత







**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక ఎక్తా హౌస్ వెనకాల గల వలిపిరెడ్డి బక్కమ్మ (80)గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్ గౌడ్ ఆదివారం ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బక్కమ్మ కుమారుడైన వలిపిరెడ్డి రాజేశ్వరరావును, కూతుర్లను ఓదార్చి గుండె ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ్ వెంట ఏక్తా భవన్ సభ్యులు మునాఫ్, కోటగిరి రాజు తదితరులు ఉన్నారు. అనంతరం అక్కడి నుండి బయలుదేరి ఇల్లందు మండలం బొంబాయి తండా గ్రామంలో ఇటీవల మృతి చెందిన గుగులోత్ కృష్ణ భార్య మంగమ్మ పెద్దకర్మకు హాజరై నివాళులర్పించారు.